


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 295 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ 27-నవంబర్ 2024 పేజీలు : 16 వెల రూ.6/

# బాపూ ఘాట్ అభివృద్ధికి 222.27 ఎకరాలు బదిలీ చేయండి



హైదరాబాద్‌లో ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలోని బాపూ ఘాట్ అభివృద్ధికి రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మహాత్మా గాంధీ చితాభస్మాన్ని కలిపిన చోట ఏర్పాటు చేసిన బాపూ ఘాట్ ను ప్రపంచ స్థాయిలో గాంధీ తాత్వికతను చాటే కేంద్రంగా తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. 2లో

## ఫుడ్ సేఫ్టీ అధికారుల నియామక తుది ఫలితాలు విడుదల

ఫుడ్ సేఫ్టీ అధికారుల నియామక పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. మొత్తం 24మందిని ఈ ఉద్యోగాలకు టీజీపీఎస్సీ ఎంపిక చేసింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇనిస్ట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ అండ్ ఫుడ్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో 24 ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకి 2022లో జులై 21న నోటిఫికేషన్ విడుదలైంది.. ఈ పరీక్షకు 16381 మంది దరఖాస్తు చేసుకోగా 2022 నవంబరు 7న ఆన్‌లైన్ విధానంలో రాత పరీక్ష నిర్వహించారు.

ఈ నెల 7, 8 తేదీల్లో సర్టిఫికెట్లను పరిశీలించారు. ఈ క్రమంలో మంగళవారం తుది ఫలితాలను వెల్లడించారు.



## ఈ నెల 30 నుంచి '6 అబద్ధాలు 66 మోసాలు' పేరుతో బీజేపీ నిరసన

-కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాలకు కౌంటర్‌గా బీజేపీ నిరసనలు
-ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని బీజేపీ నిరసన కార్యక్రమాలు
-కాంగ్రెస్ వైఫల్యాలపై ఛార్జిషీట్‌తో బీజేపీ నిరసన

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాది అవుతోంది. ఈ క్రమంలో ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తోంది. కాంగ్రెస్ విజయోత్సవాలకు బీజేపీ కౌంటర్‌గా '6 అబద్ధాలు 66 మోసాలు' పేరుతో నిరసనలు చేపట్టాలని నిర్ణయించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని చెబుతూ ఈ తరహా నిరసనలకు సిద్ధమైంది. 2లో



## రెండో దశ మెట్రో ప్రాజెక్టుల డీపీఅర్ రెడీ !

విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరానికి తోడుగా నిలుస్తూ.. మెట్రో రైలు రెండో దశ పనులకు రేవంత్ సర్కారు త్వరలోనే శ్రీకారం చుట్టనుంది. ఇందుకు సంబంధించి ఆరు కారిడార్లుగా పనులను విభజించగా.. ఐదు కారిడార్లకు డీపీఆర్‌లు సిద్ధమయ్యాయని మెట్రోరైలు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. 2లో

## అదానికి హాయ్ చెప్తే .. ఇంత డ్రామా చేస్తారా

: కెటిఆర్ మంత్రి పొంగులేటి ఫైర్

హైదరాబాద్: తాను వ్యాపారవేత్త అదానీకి హాయ్ చెప్పానని, దానికే కెటిఆర్ డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు మంత్రి పొంగులేటి. నేడు హైదరాబాద్ తో ఆయన మీడియాతో మాట్లాడుతూ, 'అదానీ తానేను హైదరాబాద్లోని ఒక హోటల్లో లిఫ్ట్ దగ్గర కలిశామని వెల్లడించారు.. పాతపరిచయంతో అదానీకి హాయ్ చెపితే దానికి ఇంత డ్రామా చేస్తారా? అంటూ నిలదీశారు. 2లో



## హోంశాఖ, శాంతిభద్రతలు నా పరిధిలో లేవు

-పవన్ కల్యాణ్
- పోలీసులకు సంబంధించి పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు
-పోలీసులను వారి పని వారిని చేసుకోనివ్వాలన్న పవన్
-నా పని నేను చేసుకుంటా అని వెల్లడి



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోలీసులకు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హోంశాఖ, శాంతిభద్రతలు తన పరిధిలో లేవని స్పష్టం చేశారు. పోలీసులను వారి పని వారిని చేసుకోనివ్వండి... నా పని నేను చేసుకుంటా అని పేర్కొన్నారు. నేను ఏం మాట్లాడినా బాధ్యతగా మాట్లాడాల్సి ఉంటుందని అన్నారు. 2లో

## ఆ రెండు పార్టీలు ఎప్పుడూ ఢిల్లీ గులాములే.. కేటీఆర్



సిరిసిల్ల, : కాంగ్రెసోళ్లు, బీజెపోళ్లు ఎప్పుడూ ఢిల్లీకి గులాములేనని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలియజేశారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో దీక్షా దివాస్ సన్నాహక సమావేశానికి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ వాళ్లకు, బీజేపీ వాళ్లకు తెలంగాణపై ప్రేమ ఉండదని, తెలంగాణ కోసం ఆరాటపడేది ఒక్క కేసీఆర్ మాత్రమే అన్నారు. 2లో

## ప్రత్యక్ష, ప్రగతిశీల పత్రమే.. "రాజ్యాంగం"

భారత రాజ్యాంగం ప్రత్యక్ష, ప్రగతి శీల పత్రం వంటిదని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పాత పార్లమెంట్ ప్రాంగణంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. ఈ వేడకుల్లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలు రాష్ట్రపతి ఆధ్వర్యంలో జరిగాయి. వివరాలు 2లో



అక్షర విజేత
27 బుధవారం , నవంబర్ 2024

# అదానికి హాయ్ చెప్తే .. ఇంత డ్రామా చేస్తారా

## - కెటిఆర్ మంత్రి పొంగులేటి ఫైర్

హైదరాబాద్: తాను వ్యాపారవేత్త అదానీకి హాయ్ చెప్పానని, దానికే కెటిఆర్ డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు మంత్రి పొంగులేటి. నేడు హైదరాబాద్ తో ఆయన మీడియాతో మాట్లాడుతూ, 'అదానీ తానేను హైదరాబాద్లోని ఒక హెూటల్లో లిఫ్ట్ దగ్గర కలిశామని వెల్లడించారు.. పాత పరిచయంతో అదానీకి హాయ్ చెపితే దానికి ఇంత డ్రామా చేస్తారా? అంటూ నిలదీశారు. అదానీతో పదేండ్లు అంటకాగింది బీఆర్ఎస్ పార్టీయేనని కౌంటర్ ఇచ్చారు.గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అదానీతో చాలా ఒప్పందాలు చేసుకుందని ఆరోపించారు. అదానీకి బీఆర్ఎస్ ఇచ్చిన కాంట్రాక్టులు రద్దు చేయాలా వద్దా క్లియర్గా చెప్పాలని కెటిఆర్ ను ప్రశ్నించారు.. మనసులో ఏదో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వంపై అదానీ మార్క్ వేస్తారా? అంటూ పొంగులేటి మండిపడ్డారు.. మా నాన్న తర్వాత మీ నాన్ననే (కెసిఆర్) ఎక్కువగా నమ్మానని, అయితే ఐదేళ్లు తడిబట్టతో నా గొంతు కోశారు' అని అవేదన వ్యక్తం చేశారు.

# బాపూ ఘాట్ అభివృద్ధికి 222.27 ఎకరాలు బదిలీ చేయండి

## - సీఎం రేవంత్

హైదరాబాద్లో ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలోని బాపూ ఘాట్ అభివృద్ధికి రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.మహాత్మా గాంధీ చితాభస్మాన్ని కలిపిన చోట ఏర్పాటు చేసిన బాపూ ఘాట్ ను ప్రపంచ స్థాయిలో గాంధీ తాత్వికతను చాటే కేంద్రంగా తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం కలిశారు.బాపూ ఘాట్ వద్ద గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం (మెడిటేషన్ విలేజ్), చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ల్యాండ్ స్కేప్ ఘాట్లు, శాంతి విగ్రహం (స్టాట్యూ ఆఫ్ పీస్), మ్యూజియంలతో గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టనున్నామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఇందుకోసం రక్షణ శాఖ భూమిని బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు.సీఎం కేంద్ర మంత్రులను కలిసిన కార్యక్రమాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కె.రఘువీర్ రెడ్డి, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఆర్.రఘురామిరెడ్డి, డాక్టర్ కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆ రెండు పార్టీలు ఎప్పుడూ ఢిల్లీ గులాములే.. కేటీఆర్

సిరిసిల్ల, : కాంగ్రెసోళ్లు, బీజెపోళ్లు ఎప్పుడూ ఢిల్లీకి గులాములేనని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలియజేశారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో దీక్షా దివాస్ సన్నాహక సమావేశానికి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ వాళ్లకు, బీజేపీ వాళ్లకు తెలంగాణపై ప్రేమ ఉండదని, తెలంగాణ కోసం ఆరాటపడేది ఒక్క కేసీఆర్ మాత్రమే అన్నారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా ఏడాది గడవకముందే ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని, నలుగురు కలిసిన ప్రతిచోట ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా, ఏ సభకు హాజరైనా కేసీఆర్ ను తిట్టడం తప్ప హామీలను మాత్రం అమలు చేయడం లేదన్నారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా రుణమాఫీ అమలు కాలేదని, కళ్యాణ లక్ష్మితో పాటు బంగారం ఇవ్వడం లేదని, మహిళలకు 2500 అందించడం లేదని, పింఛన్లు 4000 చేయలేదని ప్రజలు ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారన్నారు. ప్రజలు విరుచుకుపడుతున్న తీరు చూస్తే రోషమున్నోడు ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటారని ఎద్దేవా చేశారు.సిరిసిల్ల జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్నను దర్శించుకుని నాలుగు మంచి మాటలు మాట్లాడతాడని భావించానని, అయితే కేసీఆర్ ను తిట్టడం వరకే సరిపోయిందన్నారు. రాష్ట్రంలో నేతన్నలు ఎక్కువగా ఉన్న ప్రాంతం సిరిసిల్ల అని పవర్ లూమ్ లు మొత్తం ఇక్కడ ఉంటే వేములవాడలో నూలు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28సార్లు ప్రజాధనం కోట్ల రూపాయలు వృథా చేసి ఢిల్లీకి పోయాడని 28 రూపాయలు కూడా తేలేకపోయాడన్నారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు 8 నెలల్లో తెలంగాణకు ఎనిమిది రూపాయలు కూడా తేలేదన్నారు. ముఖ్యమంత్రి ప్రజల కోసం కాకుండా అదానీ కోసం, అల్లుడి కోసం, అన్నల కోసం, బావమరిది కోసం పనిచేస్తున్నారన్నారు. సొంత నియోజకవర్గం కొడంగల్ లో ఫార్మాసిటీ ఏర్పాటు కోసం 60లక్షల రూపాయలు ధర పలికే భూములను తక్కువ ధరలకు లాక్కోవాలని ప్రయత్నిస్తే ప్రజలు 9నెలలుగా నిరసనలు తెలియజేస్తున్న వారి సమస్య పరిష్కరించడంలో సీఎం పూర్తిగా విఫలమయ్యాడన్నారు.కనీసం వారితో మాట్లాడే మనిషి కరువయ్యాడని, అందుకే ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులను అడ్డుకున్నారన్నారు. అదే సీఎం రేవంత్ వెళ్తే ఉరికిచ్చి కొట్టే వాళ్ళని, అమాయకులను జైలులో పెట్టి వేధిస్తున్నారని, తగిన గుణపాఠం తప్పదన్నారు. తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా కేసీఆర్ దీక్ష చేపట్టి చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించుకున్నారన్నారు. అభివృద్ధి దిశలో ప్రయాణిస్తున్న రాష్ట్రం కాంగ్రెస్ చేతుల్లోకి వెళ్ళగానే దివాలా తీసిందన్నారు. తీవ్రమైన ప్రజా వ్యతిరేకత అనిపిస్తోందని ఒక్క పిలుపునిస్తే ప్రభుత్వానికి సంవత్సరీకం పెట్టే పరిస్థితి నెలకొందన్నారు. ఈనెల 29న తలపెట్టిన దీక్షా దివస్ కు తెలంగాణ వాదులు, ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు.



# రెండో దశ మెట్రో ప్రాజెక్టుల డీపీఆర్ రెడీ !



విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరానికి తోడుగా నిలుస్తూ.. మెట్రో రైలు రెండో దశ పనులకు రేవంత్ సర్కారు త్వరలోనే శ్రీకారం చుట్టనుంది. ఇందుకు సంబంధించి ఆరు కారిడార్లుగా పనులను విభజించగా.. ఐదు కారిడార్లకు డీపీఆర్లు సిద్ధమయ్యాయని మెట్రోరైలు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో మెట్రో రైలు ప్రాజెక్ట్ విస్తరణ దిశగా అడుగులు పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే, మూడవ అతి పెద్ద మెట్రో నెట్వర్క్గా హైదరాబాద్ మెట్రో నెట్వర్క్ అవతరిస్తుందని వెల్లడించారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో హైదరాబాద్ మెట్రో రైలు విజయవంతంగా నడుస్తోందని పేర్కొన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ 69 కిలోమీటర్ల మేర అందుబాటులో ఉండి ప్రపంచంలోనే ఏడేళ్ళు పూర్తి చేసుకున్న అతి పెద్ద మెట్రో రైలు ప్రాజెక్ట్గా అరుదైన ప్రతిష్టను సంపాదించుకుందని చెటప్పారు.ముంబై, చెన్నైలో లక్షల కోట్లు ఖర్చు చేసి మెట్రో రైల్ ప్రాజెక్టును విస్తరిస్తున్నారని దురదృష్టవశాత్తు మన నగరంలో విస్తరణ లేని కారణంగానే మూడవ స్థానంలో ఉన్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో మెట్రో రైల్ రెండోదశ ప్రాజెక్టు విస్తరణపై సుదీర్ఘంగా చర్చించామని పేర్కొన్నారు.రెండో దశ ప్రాజెక్ట్కు ప్రభుత్వం అత్యంత ప్రధాన్యత ఇస్తోందని చెప్పారు. మొత్తం 57 స్టేషన్లతో ప్రపంచంలోనే పీపీపీ మోడ్లో అతిపెద్ద నెట్వర్క్తో రూ.22 వేల కోట్లతో అందుబాటులో ఉందన్నారు. హైదరాబాద్ మెట్రో మూడు కారిడార్లూ విమానాశ్రయానికి కలిసేలా రెండో దశ ప్రాజెక్టులో ఐదు కారిడార్లకు డీపీఆర్ లు సిద్ధం చేసి పంపామని ఆయన అన్నారు.మొత్తం రెండో దశలో 116.4 కిలోమీటర్ల పైగా మార్గాన్ని చేపట్టనున్నట్లు ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నియమం ప్రకారం 90 శాతం రైట్ ఆఫ్ వే ఉండాలన్న నియమం మేరకు అమలయ్యేలా ప్రాజెక్టు అనుమతులకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు.

### హెూంశాఖ, శాంతిభద్రతలు

# నా పరిధిలో లేవు: పవన్ కల్యాణ్

- పోలీసులకు సంబంధించి పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు
-పోలీసులను వారి పని వారిని చేసుకోనివ్వాలన్న పవన్
-నా పని నేను చేసుకుంటా అని వెల్లడి



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోలీసులకు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హెూంశాఖ, శాంతిభద్రతలు తన పరిధిలో లేవని స్పష్టం చేశారు. పోలీసులను వారి పని వారిని చేసుకోనివ్వండి... నా పని నేను చేసుకుంటా అని పేర్కొన్నారు. నేను ఏం మాట్లాడినా బాధ్యతగా మాట్లాడాల్సి ఉంటుందని అన్నారు. మిమ్మల్ని ఇబ్బంది పెట్టినవారిని పట్టుకోవడంలో తటపటాయింపు ఎందుకని మీడియా అడిగిందని తెలిపారు. మీడియా నన్ను అడిగిన ప్రశ్నలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతా అని పవన్ కల్యాణ్ వెల్లడించారు. గత ప్రభుత్వంలో బాధ్యత, పారదర్శకత, జవాబుదారీతనం లేవని విమర్శించారు. సమోసాల కోసమే గత ప్రభుత్వం రూ.9 కోట్లు ఖర్చు చేసిందని ఆరోపించారు.పవన్ కల్యాణ్ ఇవాళ ఢిల్లీలో కేంద్రమంత్రులు సీఆర్ పాటిల్, గజేంద్ర షెకావత్ లను కలిశారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు.

# ప్రత్యక్ష, ప్రగతిశీల పత్రమే.. "రాజ్యాంగం"



భారత రాజ్యాంగం ప్రత్యక్ష, ప్రగతి శీల పత్రం వంటిదని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పాత పార్లమెంట్ ప్రాంగణంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖర్, ప్రధాని నరేంద్ర మోదీ, లోక్సభ స్పీకర్ ఓం బిర్లా తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలు రాష్ట్రపతి ఆధ్వర్యంలో జరిగాయి.ఈ సందర్భంగా ద్రౌపదీ ముర్ము మాట్లాడుతూ దేశ ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగానికి రాజేంద్ర ప్రసాద్, అంబేద్కర్ మార్గనిర్ధేశం చేశారని కొనియాడారుర. రాజ్యాంగ రచనలో భాగస్వాములను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. మన రాజ్యాగం సజీవ, ప్రతతిశీల పత్రమని, దీన్ని ఆధారంగా చేసుకునే సమాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి లక్ష్యాలను సాధించగలిగామని అన్నారు.పేదలకు పక్కా గృహాలు అందించడంతో పాటూ మౌళిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో గణనీయమైన పరోగతిని సాధించామని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా రాజ్యాంగ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించిన 15 మంది మహిళల సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా రాష్ట్రపతి రాజ్యాంగానికి సంబంధించిన పుస్తకాలు, స్మారక పోస్టల్ స్టాంప్ను విడుదల చేశారు.

### ఈ నెల 30 నుంచి '6 అబద్ధాలు

# 66 మోసాలు' పేరుతో బీజేపీ నిరసన

-కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాలకు కౌంటర్గా బీజేపీ నిరసనలు
-ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని బీజేపీ నిరసన కార్యక్రమాలు
-కాంగ్రెస్ వైఫల్యాలపై ఛార్జిషీట్తో బీజేపీ నిరసన




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాది అవుతోంది. ఈ క్రమంలో ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తోంది. కాంగ్రెస్ విజయోత్సవాలకు బీజేపీ కౌంటర్గా '6 అబద్ధాలు 66 మోసాలు' పేరుతో నిరసనలు చేపట్టాలని నిర్ణయించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని చెబుతూ ఈ తరహా నిరసనలకు సిద్ధమైంది.ఈ నెల 30వ తేదీ నుంచి డిసెంబర్ 5 వరకు నిరసన కార్యక్రమాలను నిర్వహించనుంది. ఒక్కోరోజు ఒక్కో విధంగా నిరసన తెలపనుంది. ఈ నెల 30న కాంగ్రెస్ వైఫల్యాలపై ఛార్జిషీట్, డిసెంబర్ 1న జిల్లాస్థాయిలో బీజేపీ ఛార్జిషీట్, డిసెంబర్ 2, 3 తేదీల్లో నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించింది. నిరసన చేపడుతున్న ఈ వారం రోజులు ప్రతిరోజు... ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 2 వేల మందితో సభలు కూడా నిర్వహించనుంది.

## రోడ్లు, డ్రెయిన్లు మంజూరై నెలలు గడుస్తున్నా పనులు మొదలు పెట్టని కాంట్రాక్టర్

### -ఇబ్బందులు పడుతున్న జనం



**అక్షర విజేత ఖమ్మం రూరల్:**

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్, ఆటో నగర్, శ్రీరామ్ నగర్, మారుతి నగర్,అవేర్ కాలనీ,వేంపటీ నగర్,స్థంభాద్రి నగర్,తాల్లేసి తండ,చిన్న తండ, మరియు సత్యనారాయణపురం లలో రోడ్లు మరియు డ్రెయిన్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసింది. కాంట్రాక్టర్ నెలలు గడుస్తున్నా పనులు మొదలు పెట్టడం లేదు. దీంతో జనం, వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీలు మొదలు పెట్టకపోవడం వల్ల వీదుల్లో మురికి నీరు చేరి కంపు కొడుతున్నాయి. దోమల వల్ల జనం జ్వరాల బారిన పడుతున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే తాము ఇబ్బందులు పడుతున్నట్లు ఆరోపిస్తున్నారు. .రోడ్లను మరియు డ్రెయిన్లను వెంటనే యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని కాంట్రాక్టర్ ను పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

## పెట్రోలింగ్ చేస్తుండగా పోలీసుల కంటపడ్డ విద్యార్థులు



### -పాఠశాల యజమాన్యానికి, తల్లిదండ్రులకు సమాచారం..అందించి విద్యార్థులను అప్పగించిన పోలీసులు

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో మొగుళ్ళపల్లి పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో హన్మకొండ జిల్లా పరకాలలో విద్యనభ్యసిస్తున్న ఇద్దరు విద్యార్థులు పాఠశాల నుంచి తప్పించుకుని వారి కంటపడ్డారు. కాగా వారిని మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి వివరాలు అడగగా..వారి పేర్లు చెక్క శ్రీ చరణ్, సాత్విక్ అని, పరకాలలోని శారదా విద్యాలయంల 9వ తరగతి ఒకరు, 10వ తరగతి మరొకరం చదువుతున్నామని తెలపడంతో..వారి వివరాలను సేకరించిన మొగుళ్ళపల్లి ఎస్ఐ బి అశోక్ పాఠశాల యజమాన్యంకు, విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారాన్ని అందించి వారికి అప్పగించారు. ప్రజారక్షణ కోసం నిరంతరం పనిచేస్తూ..మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ గ్రామాలలో గస్తీ కాస్తున్న పోలీసుల సేవలు మరువలేనివని, స్కూల్ నుండి తప్పించుకున్న విద్యార్థులకు ఏలాంటి ఆటంకాలు జరగకుండా..పెట్రోలింగ్ లో కనిపెట్టి తల్లిదండ్రులకు, పాఠశాల యజమాన్యానికి సమాచారాన్ని అందించి..విద్యార్థులను అప్పగించి..మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఎస్ఐ బి అశోక్ పాఠశాల యజమాన్యంకు, విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.

## మా ఊరు నుండి బస్సును నడపాలి

### - డిపో మేనేజర్ కి వినతి

### - సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్



**అక్షర విజేత మరిపెడ:-**

మహబూబాబాద్ డిపో బస్సులు గుండెపుడి మీదుగా నడపాలని డిపో మేనేజర్ శివప్రసాద్ కి మరోసారి విజ్ఞప్తి చేయడం జరిగింది. గుండెపుడి మరిపెడ మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయినా స్కూల్ పిల్లలకు ఇబ్బందిగా ఉందన్నారు. బునాహంపురం గ్రామం నుంచి గుండెపుడి ప్రాథమికొన్నత హైస్కూల్ కు 55 మంది విద్యార్థిని విద్యార్థులు రావడం జరుగుతుంది, అందువల్ల రోడ్డు సౌకర్యం ఉన్నా కూడా బస్సు రాకపోవడం చాలా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులు, అదేవిధంగా గుండెపుడి గ్రామం నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి కూడా ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బస్సు పునరుద్ధరణ త్వరగా త్వరితగతిన జరగకపోతే, పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించి బస్సు వచ్చేవరకు పోరాడుతామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు బాణాల రాజన్న లక్ష్మయ్య గారు కందాల రమేష్ బోడుపట్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత ఎర్రుపాలెం:**

దేశప్రజలందరికీ న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాలతో రూపొందించబడిన మన భారత రాజ్యాంగం మంగళవారం నాటికి 75 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా నవతరం గ్రూప్ ఆధ్వర్యంలో ఎర్రుపాలెంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కోటా లోకేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడిన సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని మనసారా స్మరించుకుంటూ భారత రాజ్యాంగ స్ఫూర్తితో ముందడుగు వేస్తూ ప్రజలందరికీ 75వ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నవతరం అధ్యక్షులు కోటా లోకేష్ ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, బొబ్బిలిపాటీ బాబురావు, సగ్గుర్తి ముత్యాలరావు, పల్లె కంటి సుధీర్ ,మోహన్ రావు, సుధాకర్, వెంకటేశ్వరరావు, జమలయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి

### -పల్లె ప్రాంతాల సర్వతోముఖాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం.
### -రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 12,250 కోట్ల రూపాయల పనులకు శ్రీకారం
### - 12 కోట్ల రూపాయలతో వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి
### - పలు పనులు ప్రారంభమైన శంకుస్థాపనలు.
### -ఎమ్మెల్యే మేఘా రెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మారుమూల పల్లెలను సైతం అభివృద్ధి పదంలో నడిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నేడు శ్రీకారం చుట్టిందని, రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 12250 కోట్లకు సంబంధించిన పనులకు శంకుస్థాపనలు జరుగుతున్నాయని, వనపర్తి నియోజకవర్గంలో సైతం 12 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు మొదలైనట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో మంగళవారం ఆయన నూతన గ్రామపంచాయతీ భవణ నిర్మాణానికి, అంగన్వాడి భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నేడు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించిందని గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలను, నూతన అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణాలను, పొలం బాటలను, రైతులకు వ్యవసాయోగ్యమైన పాంపాండ్స్, వర్మి కంపోస్ట్ ఫిట్ నిర్మాణాలను గ్రామాలలో సిసి రోడ్లు నిర్మాణాలను, నర్సరీ అభివృద్ధిని, చెక్ డ్యామ్ ల నిర్మాణం గల్లి కంట్రోల్ వాల్సు లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టే ఈ అభివృద్ధి పనులు రైతులకు గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగంపల్లి గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన చెక్ డ్యామ్ ను వారు పరిశీలించారు కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ మల్లయ్య, డి ఆర్ డి ఏ ఏ ఊరు పిడి ఉమాదేవి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ పెద్దమందడి ఎంపీడీవో పంచాయతీరాజ్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు





**అక్షర విజేత అలంపూర్**

అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వము ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు ఉండవెల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే విజయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రభుత్వము అయిదు నెలల యాక్షన్ ప్లాన్ నిర్వహిస్తున్నది అందులో భాగంగా పశువుల షెడ్లు కోళ్ల ఫారం షెడ్లు నీటి తొట్లు(అజోల్ల)వర్మి కంపోస్టు నాడెప్ కంపోస్ట్ ఇంకుడు గుంతల నిర్మాణం అంగన్వాడి భవన నిర్మాణము పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం చెక్ డ్యాముల నిర్మాణం మెటల్ రోడ్డు నిర్మాణము ఫారం ఫండ్స్ వర్షపు నిల్వ నీటి తొట్లు వంటి పనులు చేసుకునేందుకు అవకాశం ఉన్నది కావున అర్హులైన రైతులు మరియు ప్రజలు ఉపాధి పనులను సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే విజయుడు సూచించారు అనంతరం ఎమ్మెల్యే విజయుడు ఉండవెల్లి గ్రామానికి చెందిన పుష్పలత కు మంజూరైన పశువుల షెడ్డు నిర్మాణం అజోల్లా పనులకు భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల గుండె చప్పుడు పవిత్ర గ్రంథమైన రాజ్యాంగం






### - 75వ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు.

**అక్షర విజేత ఖమ్మం:**

భారత రాజ్యాంగం ఆమోదం పొందిన నవంబర్ 26ను 'రాజ్యాంగ దినోత్సవం'గా జరుపుకొంటున్నాం. అయితే పాలన అందించే రాజకీయ పక్షాల్లో కొన్ని రాజ్యాంగ మూలాలూ, లక్ష్యాలనూ మరచి వ్యవహరించడమే బాధాకరం.టీ అమ్మిన సాధారణ పేద బాలుడు పెరిగి పెద్దవాడై ప్రధాని పదవిని పొందాడన్నా, ఒక భర్త చనిపోయిన స్త్రీ దేశ ప్రధాని అయ్యిందన్నా, అంటరానితనాన్ని ఎదుర్కొన్న జాతులు చదువుకుని ఉద్యోగాలు చేస్తున్నాయన్నా... ఒకటేమిటి ఈ దేశంలో అంతో ఇంతో మానవ విలువలూ, ప్రజా స్వామ్యం మనగలుగుతున్నాయంటే దానికి కారణం మన రాజ్యాంగమే.భారత రాజ్యాంగం ఒక విప్లవాత్మకమైన లిఖిత గ్రంథం. ప్రత్యామ్నాయ భావజాలంతో కూడిన దేశ అభివృద్ధికి సంబంధించిన పత్రం. దాన్ని రాయడానికి ఎందరు ఎన్ని విధాలుగా త్యాగం చేశారో మాటల్లో చెప్పడం కష్టమే. ముఖ్యంగా బాబా సాహెబ్ అంబేద్కర్ పూర్తి సమయాన్ని, మేధస్సును రాజ్యాంగ రచనపై కేంద్రీకరించి తన ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టారు. 395 ఆర్టికల్స్, 8 షెడ్యూళ్ళు (ప్రస్తుతం 12 షెడ్యూళ్ళు), 22 భాగాలతో ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగంగా అవతరించింది మన రాజ్యాంగం. 11 సార్లు సమావేశమైన రాజ్యాంగ సభ 165 రోజుల పాటు సాగింది. 114 రోజులు ముసాయిదా రాజ్యాంగం గురించి చర్చ జరిగింది. 1946 డిసెంబర్ 9న మొట్టమొదటి సమావేశం జరిగితే 1947 ఆగస్టు 29న రాజ్యాంగ రచన సభ డ్రాఫ్టింగ్ కమిటీని ఎన్నుకుంది. 7,635 ఆర్టికల్స్ సవరణలను సభ ముందు ఉంచగా 2,473 సవరణలను ఆమోదించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ మన రాజ్యాగాన్ని ఆమోదించింది. మారుతున్న దేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించుకునే వెసులుబాటు కల్పించడం విశేషం. ప్రస్తుతం సెప్టెంబర్ 2023 వరకు 106 సవరణలు జరిగాయి.అయితే రాజకీయపార్టీలు, నాయకుల పనితీరు రాజ్యాంగం ఆశించిన విధంగా కాకుండా రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా ఉండటమే బాధాకరం. బహుళ జాతులూ, సంస్కృతులూ, మతాలూ, కులాలూ ఉన్న దేశంలో 'ఒకే దేశం- ఒకే జాతి' అనే ధోరణిలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో అనేక నిర్ణయాలు తీసుకుంటోంది.రాష్ట్రాల హక్కులను కాలరాసి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా సమాఖ్య విధానానికి తూట్లు పొడుస్తోంది. రైతు వ్యతిరేక చట్టాలు, పౌరహక్కులను కాలరాసే చట్టాలు, మైనారిటీ వ్యతిరేక చట్టాల రూప కల్పనకు పాటుపడుతూ రాజ్యాంగ మూల సూత్రా లకు విరుద్ధంగా వ్యవహరిస్తోందనే విమర్శ ప్రస్తుత ప్రభుత్వంపై ఉంది.భారతదేశంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉన్న దన్నది వాస్తవం. రాజ్యాంగాన్ని సమూలంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనేది ఇటీవలి ప్రజా స్వామ్యవాదుల ప్రధాన ఆందోళన. నిజంగా అదే జరిగితే దేశం సౌభ్రాతృత్వం కోల్పోయి... స్వాతంత్ర్యం ప్రమాదంలో పడుతుంది. 'నేను ఎంతో కష్టపడి సాధించిన ఈ హక్కుల గిడారును చేతనైతే ముందుకు తీసుకుని వెళ్ళండి లేదా అక్కడే వదిలి వేయండి.అంతేకానీ వెనక్కి మాత్రం లాగవద్దు' అన్న బాబా సాహెబ్ మాటలు గుర్తెరిగి ప్రతి భారతీయుడూ బాధ్యత గల పౌరునిగా రాజ్యాంగాన్ని యథాతథంగా అంగీకరించాలి. తదనుగుణంగా వ్యవహరించాలి. భారతదేశం ఊపిరి, గౌరవం, ఉనికి రాజ్యాంగంలో నిక్షిప్తమై... దేశ ప్రజల గుండె చప్పుడై ఉంది. కావున యావత్ భారత ప్రజల పవిత్ర గ్రంథమైన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే ప్రాథమిక బాధ్య తగా ఉండాలి.

## మన ఊరిలో పనుల జాతర కార్యక్రమం లో భాగంగా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు.



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్.

నారాయణఖేడ్ నియోజికవర్గం నారాయణఖేడ్ మండల్ గునుకుల కుంట నుండి శంకరం పేట్ మండలం బద్దరం గ్రామం వరకు %జ==% గ్రాంట్ నుండి మంజూరు అయినా 2కోట్ల 40 లక్ష ఫార్మషన్ రోడ్డు ను ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్,డీసీసీ ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల కలను నేరవేర్చిన స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ,మారుతీ, కృష్ణా, శివకాంత్ పటేల్, సంగమేష్ పటేల్, సాయి చరణ్, గుత్తి రమేష్ రామ్ కిసాన్,ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## బీమా నగదు అందజేత



అక్షరవిజేత సంగెం

సంగెం మండలంలోని కుంటపల్లి గ్రామంలో ఏకశిలా పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార (పరిమిత)సంఘం లోని సభ్యులు గా ఉన్న. చిర్ర యాకయ్య ఇటీవల మృతి చెందారు, ఇతని నామిని. భార్య. చిర్ర మరియమ్మ కి .అభయ నిధి ఇన్సూరెన్స్ తో పాటు క్లైమ్, రెండు బోనస్, పొదుపు డబ్బులు కలిపి మొత్తం, ఇన్సూరెన్స్ రూపాయలు.100219/- లను సంఘ కార్యాలయంలో మంగళవారం రోజున.ఆర్థిక చేయూత డబ్బులు. మృతుని కుటుంబానికి అధ్యక్షుడు, కాగితాల జగన్నాథ చారి ఉపాధ్యక్షులు చిర్ర మొగిలి.డైరెక్టర్లు బీమా నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కాగితాల జగన్నాథచారి, ఉపాధ్యక్షులు చిర్ర.మొగిలి డైరెక్టర్లు , చిర్ర ప్రకాష్ చిర్ర చంద్రకాంత్,గాదే ఇంద్రయ్య, చింతాకుల సురేందర్. మాచ పత్రి వీరభద్రయ్య.చిర్ర స్వరాజ్ రావుల శ్రీనివాస.మెట్టిపెల్లి బాబు రావుల రమేష్ పెంతల సంపత్ .సంఘ గణకుడు. కూచన కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్ టియూసి 327 జెండా తోనే కార్మికుల శ్రేయస్సు

### - తొర్రుర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు భోజ్యాలు,సికిందర్




**-మాయ మాటలతో యూనియన్ కండువాలు వేశారు**

అక్షర విజేత మరిపెడ:-

విద్యుత్ కార్మికుల శ్రేయస్సు ఐఎన్ టియూసి 327 జెండా తోనే సాధ్యమని తొర్రుర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సికిందర్ లు అన్నారు.మరిపెడ లో సబ్ డివిజన్ సమావేశంలో వారు మాట్లాడారు. మరిపెడ సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్నటు వంటి విద్యుత్ ఉద్యోగులను బెదిరించి మాయ మాటలతో మభ్యపెట్టి టిఆర్ వి కె ఎస్ నాయకులు కావాలని ఐఎన్ టి యూసి 327 యూనియన్ కు సంబంధించిన కొందరు ఉద్యోగులను మాయమాటలతో కండువాలు కప్పడం జరిగిందన్నారు. మంగళవారం గడ్డం సుధాకర్, భాస్కర్ నాయక్, చరణ్ తేజ్ తిరిగి సొంత గూటికి ఐఎన్టీయూసీ 327 లో చేరారు.వీరిని 327 తొర్రుర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శుల భోజ్యాలు, ధరావత్ సికిందర్ లు వారిని యూనియన్ కండువా కప్పారు.తిరిగి సొంతగూటికి చేరారు. ఈ సమావేశంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిషన్,పి నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కే పాషా, జిల్లా నాయకులు నర్సయ్య,సబ్ డివిజన్ సభ్యులు మెహరాజ్ పాషా, ఏఎల్ ఎం లు అనిల్, సులేమాన్,అశోక్, సత్తార్,బిచ్చ,తదితరులు ఉన్నారు.

## ముమ్మరంగా తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం.

అక్షర విజేత బోనకల్ :



తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని చిరునోముల నారాయణపురం గ్రామాల్లో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ముమ్మరంగా సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. పార్టీ సభ్యత్వం తీసుకోవడం వలన ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల ప్రమాద బీమా తో పాటు సహజ మరణం వారికి పదివేల రూపాయలు మట్టి ఖర్చుల కింద ఇవ్వటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మైనేని రవికుమార్,సాదినేని హనుమంతరావు,సూర్యదేవర రమేష్,చావ హనుమంతరావు, కరివేద పిచ్చయ్య, గొల్లపల్లి నాగమల్లేశ్వరరావు, రావూరి నరేష్, గొల్లపల్లి రాధా, మల్లాది లింగయ్య ,కరివేద లత,తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ స్ఫూర్తితో 29న జయశంకర్ భూపాలపల్లి జిల్లా

# బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివాస్.

**-కేసీఆర్ సచ్చుడో..తెలంగాణ వచ్చుడో**

**-2009 నవంబర్ 29 రాష్ట ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు అది**

**-కేసీఆర్ వెంటే నిలబడిన 3.5 కోట్ల మంది**

**-సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి**

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:


ఉద్యమ నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ఫూర్తితో ఈ నెల 29న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు 33 జిల్లా కేంద్రాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో దీక్షా దివాస్ కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణపై కేసీఆర్ చెరగని ముద్రవేశారని, మళ్లీ ఆనాటి ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ, నాడు తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని స్మరించుకుంటూ, ఆ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించేలా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ దుర్మార్గ కాంగ్రెస్ పార్టీ, బీజేపీకి బుద్ధి చెప్పేందుకు కదం తొక్కుతామని హెచ్చరించారు. ఈనెల 29న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించే దీక్షా దివాస్ కార్యక్రమ విజయవంతానికి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

**'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ తెచ్చుడో' నినాదంతో దీక్ష**

అరవై ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ గులాబీ జెండాను ఎగురవేశారని చదువు అన్నారెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం చేసిన మహా నాయకుడు కేసీఆర్ అని ప్రశంసించారు. '2009 నవంబర్ 29న కేసీఆర్ నాడు చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు అని గుర్తు చేశారు. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినమని తెలిపారు. ఆనాడు 'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ తెచ్చుడో' అని తెగువ చూపిన నాయకుడికి 3.5 కోట్ల మంది తెలంగాణ ప్రజలు ముక్తకంఠంతో అండగా నిలబడ్డారని, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి, మెప్పించి, కులాలకు, మతాలకు అతీతంగా అందరినీ కలిపిన సందర్భం దీక్షా దివాస్' అని అన్నారెడ్డి అన్నారు.

**రెండు జాతీయ పార్టీల మెడలు వంచుతాం**

తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో నేడు మళ్లీ రెండు జాతీయ పార్టీల మెడలు వంచాల్సిన బాధ్యత ప్రతి తెలంగాణ పౌరుడిపై ఉన్నదని చదువు అన్నారెడ్డి పిలుపునిచ్చారు. 'అప్పుడున్న సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు ఛిద్రమైందని తెలిపారు.



ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ ఇప్పుడవే పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. అవే నిర్బంధాలు, అవే అణచివేతలు, అవే దుర్భరమైన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. అందుకే దీక్షా దివాస్ నుంచి స్ఫూర్తి పొంది..కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి 4 కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవడానికి మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. 'స్వీయ రాజకీయ అస్థిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష' అన్న ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితో పోరాడుదామని చెప్పారు. ఈ రోజు ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని, ఆనాటి పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. దాని కోసం ప్రజలంతా కలిసికట్టుగా ముందుకెళ్లాల్సిన సందర్భం వచ్చింది' అని అన్నారెడ్డి అన్నారు.

# అయిజ పట్టణ కార్యాలయంలో సంవిధాన్ దివస్ కార్యక్రమం.

**-76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది**

అక్షర విజేత అయిజ

అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంలో ప్రియాంబుల్ ఆఫ్ కాన్స్టిట్యూషన్ ని చదివి వినిపించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావ్ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటోంది దీన్నే సంవిధాన్ దివస్ అని కూడా అంటారు ఇదే రోజును జాతీయ చట్ట దినోత్సవంగా కూడా జరుపుకుంటారని 1949నవంబర్ 26న భారతదేశ రాజ్యాంగాన్ని దత్తత చేసుకుంది అంటే భారత రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని స్వీకరించింది ఆ తర్వాత 1950 జనవరి 26నుంచి భారత్‌లో రాజ్యాంగం అమల్లోకి వచ్చింది ఐతే ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవం జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని మాత్రమే దేశ ప్రజలు ఎక్కువగా జరుపుకుంటున్నారని 2015 నవంబర్ 19న కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2015 అక్టోబర్ 11న ముంబైలో సమానత్వ జ్ఞాపిక దగ్గర డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పునాది రాయి వేస్తూ ఈ ప్రకటన చేశారు 2021లో అంబేద్కర్ 131వ జయంతి జరిగింది భారత



రాజ్యాంగ ప్రతిని రూపొందించిన రాజ్యాంగ కమిటీకి అంబేద్కర్ అధ్యక్షుడిగా వ్యవహరించారు రాజ్యాంగ రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ స్వామి పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ లక్ష్మణా చారి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేర్యాల డివిజన్ సాధన కోసం అందరూ కలిసి రావాలి

**-డివిజన్ జేఏసీ కో కన్వీనర్ ఒగ్గు రాజు, సంప్రదింపుల కమిటీ సమన్వయకర్త అందె బీరయ్య**

**-కొమురవెల్లి మండల నూతన కమిటీ ఎన్నిక**

**-7నవంబర్ 30న జరిగే ప్రజా సంకల్ప దీక్ష జన సమీకరణకు తరలిరావాలని పిలుపు**

అక్షర విజేత, కొమురవేల్లి:

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఈ ప్రాంత బిడ్డలుగా అందరూ కలిసి రావాలని డివిజన్ జేఏసీ కో కన్వీనర్ ఒగ్గు రాజు, జేఏసీ రాజకీయ వ్యవహారాల సంప్రదింపుల కమిటీ సమన్వయకర్త అందె బీరయ్య లు పిలుపునిచ్చారు. 30వ తేదీన జరిగే ప్రజా సంకల్ప దీక్షను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం కొమురవెల్లి మండల కేంద్రంలోని వైశ్య సత్రంలో ఏర్పడి చేసిన సమావేశానికి మండల కన్వీనర్ చెరుకు రమణారెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాల,



కొమురవెల్లి, మద్దూరు, దూలిమిట్ట మండలాల ప్రజలు 8 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు ధర్నాలు దీక్షలు వినతిపత్రాలు సమర్పించినా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని ఇష్ఠారాజ్యంగా ఇతర ప్రాంతాలలో కలిపి ప్రజల అవసరాల కోసం వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చేర్యాలకు తిరిగి పూర్వ వైభవం రావాలంటే రెవెన్యూ డివిజన్ సాధనే ఏకైక లక్ష్యం అని ఆ దిశగా అన్ని వర్గాల ప్రజలు ఈనెల 30న చేర్యాల9 పట్టణంలోని అంగడి బజార్ అంబేద్కర్ సెంటర్ వద్ద తలపెట్టిన ప్రజా సంకల్ప దీక్షకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మండల కమిటీని ప్రకటించారు. జేఏసీ మండల కన్వీనర్ గా చెరుకు రమణారెడ్డి, కో కన్వీనర్ గా కుడిక్యాల బాల్ మోహన్, ర్యాకం ప్రభాకర్, మహిళా కన్వీనర్ గా ఎల కనకలక్ష్మి, కో కన్వీనర్ గా దొంతర బొయిన లక్ష్మి, యూత్ కన్వీనర్ గా సుంచు శ్రీనివాస్, కో కన్వీనర్ గా ఉప్పన వంశీకృష్ణ, జేఏసీ సలహాదారులుగా ఉప్పల చంద్రశేఖర్, దొడ్ల విష్ణు మూర్తి, మండల కార్యవర్గ సభ్యులుగా ఎరబోయిన స్వామి, మంకాల నాగేష్, ఎదుల గణేష్, మల్లం శ్రీనివాస్, మాట్ల కిషన్, సార్ల లింగం, ప్రసాద్ రెడ్డి, గంగుల ఐలయ్య, బుడిగ మధు, చింతల పరుశరాములు, కంకణాల దుర్గయ్య, దండు అన్వేష్, తాడూరి అన్నపూర్ణ, ఎండి రేష్మ, తాళ్లపల్లి వసంత, తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఏఎంసీ డైరెక్టర్ తడక లింగమూర్తి, జేఏసీ మండల్ నాయకులు బూరుగు సత్తయ్య గౌడ్, తాడూరి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం చేసిన చీరాల రాంబాబు దంపతులు

**అక్షర విజేత ఎర్రుపాలెం:**



ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సేవాసమితి సభ్యులు తెలిపారు. మంగళవారం చీరాల గ్రామం బాపట్ల జిల్లా వాస్తవ్యులు పెరిశట్ల రాంబాబు, శ్రీలక్ష్మి దంపతులు మరియు కుటుంబ సభ్యులు సహకారంతో జమలాపురం అయ్యప్ప భక్తులకు, శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేసినట్లు వారు తెలిపారు. సేవా సమితి వారు మాట్లాడుతూ ప్రతిరోజు అన్నం గోవిందా దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు బొబ్బా కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు యిమ్మడి ఈశ్వరచంద్ర విద్యాసాగర్, కార్యదర్శి ఎల్వి నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి చింత కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ,కాకుమాను లీలా కృష్ణ,మాజీ ఈవో ఏ విష్ణుమూర్తి,వెంకటేశ్వర సేవ సమితిసభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తూలేకాలన్ లో సీసీ రోడ్లను ప్రారంభించిన కోడూరి రమేష్.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**



ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధి దశలవారీగా జరుగుతుంది అని కోడూరి రమేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకాలన్ (పెత్తుల్ల) గ్రామంలో సీసీ రోడ్లను ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి ఎన్ఆర్ఎస్జి నిధులు సీసీ రోడ్ల నిర్మాణానికి 20 లక్షల రూపాయలు ఇవ్వడం చాలా సంతోషకరం అన్నారు. గ్రామ అభివృద్ధికి ఇంకా ఎమ్మెల్యే చొరవతో దశల వారీగా గ్రామన్ని అభివృద్ధి చేసుకుంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమములో సత్తు శేషంక్ రెడ్డి, సుర్వి సాయిలు, కలకొండ కృష్ణ, బోద మహేందర్, తిరుమల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కిషన్ రెడ్డి, పండు, నరసింహ, ప్రభు, శివ, ఐలయ్య, మహేష్, సాయి, యాదగిరి, ఆగయ్య, రమేష్, తేజ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మాల మహానాడు సింహ గర్జనను విజయవంతం చేద్దాం



**-దర్శనాల రమేష్ బాబు**

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:**

డిసెంబర్ 1న హైద్రాబాద్ లోని ఫరేట్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న మాల మహానాడు సింహ గర్జనను విజయవంతం చేసేందుకు మాలలు, మాలల ఉపకులాలు అధిక సంఖ్యలో హాజరై సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మాల ఎంటర్ప్రైజెస్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ దర్శనాల రమేష్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో మాల మహానాడు సింహ గర్జన వాల్ పోస్టర్ ను ఆయన మాల మహానాడు సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాల కులస్తులు దర్శనాల చంద్రమౌళి, గుత్తికొండ తిరుపతి, గూడెపు హరికృష్ణ, గిరి మల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా

**అక్షర విజేత గద్వాల/కేటిదొడ్డీ**



జోగులాంబ గద్వాల నియోజకవర్గ గద్వాల జిల్లా కేటుదొడ్డి మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ మరియు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సన్మానించిన కొండాపురం గ్రామ బిఆర్ఎస్ నాయకులు నక్క రవి గాజుల కృష్ణ రెడ్డి ఈ నెల 29న జరిగే దీక్ష దివాస్ విజయవంతం చేయాలి ప్రతి మండలం ఇన్చార్జిలను గ్రామ క్లస్టర్ ఇంచార్జ్ లను నియమించి ప్రతి గ్రామం నుంచి 100మంది పాల్గొనే విధంగా చేయాలని గ్రామాల్లో యువత ఆసక్తిగా ఉన్నవారికి ముందుండి సహాయ సహకారాలు అందిస్తానని పలు సూచనలు సలహాలు అభిప్రాయ సేకరణతో ముందుకు వెళ్దామని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ ముఖ్య నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన

**-ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క**

**-బి ఏం ఎల్ ఏ గండ్ర సత్యనారాయణ రావుబి**

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:**



లిబిజయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపురం మండలం వెల్తుర్ల పల్లి క్రాస్ నుండి గుర్రం పేట వరకు 15 కోట్ల రుపాయాలతో నిర్మించనున్న బి.టి రోడ్డు, హై లెవల్ వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా దనసరి అనసూయ సీతక్క, ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు, పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

## తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలు







**అక్షరవిజేత,కంగ్టి :**

తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఆడిఆ నూతన్ కుమార్, ఎంఆర్ఓ అబ్దుల్ నజీబ్ ఖాన్, ఎంపీడీవో సత్తయ్య, డిఎల్పిఓ సంజీవ్ రావు, సుభాష్ పాల్గొన్నారు.విద్యార్థుల కోసం అందుబాటులో ఉన్న సౌకర్యాలు, హాస్టల్ నిర్వహణ, పాఠశాల పనితీరు, మరియు భోజన నిర్వహణపై అధికారులు సమీక్షించారు. పాఠశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ నవీన్ గౌడ్, డిప్యూటీ వార్డెన్ కేదార్నాథ్, శివకుమార్ సార్, మరియు దేవేందర్ సార్ వారిని సాదరంగా స్వాగతించి, పాఠశాల సంబంధిత అన్ని వివరాలు వివరించారు.తనిఖీ సందర్భంగా అధికారులు పాఠశాలలో విద్యార్థులకు అందజేయబడుతున్న విద్య, ఆహార నాణ్యత, మరియు హాస్టల్ సౌకర్యాలపై ప్రశంసలు కురిపించారు. విద్యార్థుల అభివృద్ధి కోసం మరింత ప్రణాళికలు అమలుచేయాలని ప్రిన్సిపల్‌కు సూచించారు.అనంతరం స్పెషల్ ఆఫీసర్ నూతన్ కుమార్ మాట్లాడుతూ, "విద్యార్థుల భవిష్యత్తు బాగుండేందుకు పాఠశాల సిబ్బంది మరింత కృషి చేయాలి. పాఠశాల ప్రతిభను మరింత మెరుగుపర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటాం," అని హామీ ఇచ్చారు.ఈ తనిఖీల ద్వారా పాఠశాల కార్యకలాపాలపై స్పష్టత ఏర్పడి, ప్రభుత్వ విధానాల అమలును మరింత బలోపేతం చేయడం జరిగింది. విద్యార్థులు, సిబ్బంది అధికారులు చేసిన సడెన్ విజిట్‌పై హర్షం వ్యక్తం చేశారు.

# అస్వస్థతకు గురై విద్యార్థిని మృతి

**-కస్తూర్బా స్కూల్ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని తల్లిదండ్రుల ఆరోపణ**

**-పెద్ద మనుషుల రంగ ప్రవేశంతో పోలీస్ కేసులు కాకుండా..విద్యార్థి ప్రాణానికి లక్ష రూపాయల ఖరీదు**

**-విద్యార్థినీ మృతికి కాలకులపై చర్యలకు విద్యార్థి సంఘాల డిమాండ్**

**-నిత్యశ్రీ కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్**

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట కస్తూరిబా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న నిత్యశ్రీ 16 అనే విద్యార్థిని మృతి చెందింది. పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే తమ కూతురు మృతి చెందిందని విద్యార్థిని తల్లిదండ్రులు ఇందిర-రవిలు ఆరోపిస్తున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన ఇందిర-రవి దంపతులకు ఇద్దరు పిల్లలున్నారు. వారిలో కూతురు నిత్యశ్రీ జమ్మికుంట పట్టణంలోని కస్తూరిబా పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. ఈ నెల 17న నిత్యశ్రీ పాఠశాలలో అస్వస్థతకు గురైంది. కాగా సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు నిత్యశ్రీని ఆసుపత్రికి తీసుకెళ్లి డాక్టర్ కు చూపించి తిరిగి హాస్టల్లో చేర్పించారు. తదుపరి విద్యార్థినీ పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ, పాఠశాల ఉపాధ్యాయురాలు అనూష, ఏఎన్ఎం ప్రభావతిలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి తన కూతురి ప్రాణాలను బలి తీసుకున్నారని తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. తన కూతురు నిత్యశ్రీ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో వారికి సరైన సమయంలో సమాచారం అందించలేదని తల్లిదండ్రులు వాపోయారు. తన కూతురు ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాలాడుతున్న సమయంలో తమకు సమాచారం అందించారని, వెంటనే చికిత్స నిమిత్తం హన్మకొండలోని ఒక ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిందని తల్లిదండ్రులు తెలిపారు. తన కూతురు మృతి చెందడానికి పాఠశాల సిబ్బందే కారణమని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విద్యార్థిని మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు పాఠశాలకు వచ్చి వివరాలను సేకరించి జిల్లా కలెక్టర్ కు నివేదికను అందజేయనున్నట్లు తెలిపారన్నారు. ఈ మేరకు పాఠశాల సిబ్బందిపై ఎలాంటి కేసులు నమోదు కాకుండా ఉండేందుకు పెద్దమనుషుల రూపంలో కొంతమంది మధ్యవర్తులు రంగ ప్రవేశం చేసి మృతి చెందిన విద్యార్థిని ప్రాణం ఖరీదు లక్ష రూపాయలకు వెలకట్టినట్లు సమాచారం. అలాగే పాఠశాల యజమాన్యంపై ఎలాంటి కేసులు పెట్టకుండా తల్లిదండ్రులతో బేరసారాలు చేయడంతో దిక్కు తోచలేని స్థితిలో ఉన్న ఆ విద్యార్థిని తల్లిదండ్రులు పెద్దమనుషుల ఒప్పందానికి తలొగ్గినట్లు మొగుళ్ళపల్లి మండలంలో జోరుగా చర్చ కొనసాగుతుంది. ఈ సందర్భంగా విద్యార్థిని మృతికి కారణమైన పాఠశాల యజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, నిత్యశ్రీ కుటుంబానికి ప్రభుత్వం 5 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బాలు నాయక్ ముందస్తు అరెస్ట్.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

గిరిజన లంబాడి భూముల్లో ఫార్మ కంపెనీ పెట్టొద్దు, జైల్లో ఉన్న గిరిజన లంబాడి రైతులను తక్షణమే విడుదల చేయాలి. అదేవిధంగా అమాయక గిరిజన మహిళలపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో చలో రాజభవన్ కార్యక్రమం చేపట్టడంతో గిరిజన సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బాలు నాయక్ ని మంగళవారం ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ అరెస్టులతో గిరిజనుల ఉద్యమాన్ని ఆపలేరు లాగచర్ల కొడంగల్ నియోజకవర్గం లంబాడి రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని తెలిపారు.



# గోవు పవిత్రతకు, శుభానికి చిహ్నం..

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

భారతీయులు ఆవును గోమాత అని పిలుస్తారుని గోవు పవిత్రతకు శుభానికి చిహ్నం అని శ్రీ సాయి మందిరం అర్చకులు గంగాధర శర్మ తెలిపారు. మంగళవారం కార్తీక బహుళ ఏకాదశిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి నగర్ లో గల శ్రీ వాసవి ఎన్ క్లేవ్ లో గోపూజ నిర్వహించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ గోవు యొక్క పాలు, మూత్రము పేడ ఎంతో పవిత్రమైనది. ఆవును పూజించిన రోజున పనులు ప్రారంభించడం ఎంతో శుభ సూచకంఅన్నారు. శ్రీ కృష్ణ పరమాత్మ గోపాలకుడిగా వ్యవహరించాడని పురాణాలు చెబుతున్నాయన్నారు. ప్రాచీన పవిత్ర భారతీయ సంస్కృతీ సంపదలకు ప్రతీక గోమాత అని భారతీయులకు అనాది నుంచీ ఆరాధ్య దేవత గోవుఅన్నారు. మానవ జాతికి ఆవుకన్న మిన్నగా ఉపకారం చేసే జంతువు మరొకటి లేదన్నారు. గోవులు అధికంగా క్షీరం ఇవ్వాలనీ, అవి ఎన్నడూ ఎవరిచేతా దొంగిలింపబడరాదనీ, దుష్టుల వాతపడగూడదనీ, అధిక సంతతి పొందాలనీ, యజుర్వేదంలో చేయబడిందన్నారు. యజ్ఞ యాగాదులలో హవనానికై దుగ్ధ ఘృతాలనందించే గోవు సకల ప్రాణికోటికీ జీవాధారమైనదనీ, గోసేవ వల్ల ధీరోదాత్త గుణాలు అలవడగలవనీ, ధన సంపదలు వృద్ధి పొందగలవనీ ప్రశంసించబడిందనీ తెలిపారు. ఆవు కొమ్ములు మూలంలో బ్రహ్మ, విష్ణువు నివసిస్తారు. అగ్రభాగాన తీర్థస్థానములు, స్థావర జంగమములు అలరారి వున్నాయనీ శిరస్సుకు మధ్యబాగం శంకరుని గేహ, బిగువు అంగాలలో చతుర్దశ భువనాలు ఇమిడి ఉన్నాయి అని అథర్వనవేదం చెబుతున్నదని పేర్కొన్నారు. ఏక్కడైతే గోవులను పూజిస్తారో ఆ ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి



సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం, శ్రీ వాసవి ఎన్ క్లెవ్ సభ్యులు మీలా లక్ష్మణ రావు,శ్రీ రాం కృష్ణా రావు,నంద్యాల నరేందర్ రెడ్డి,గుండా పరమేశ్,తాటి కొండ రమేష్ ,బ్రాహ్మదేవర మదు,మీలా శ్రీదేవి, బచ్చునీరజ,పందరి కిరణ్మయి, నంద్యాల స్వాతి,పారేపల్లి జ్యోతి,గుండా శైలజ,గుంటూరు శ్యామల,కొడిత్యాల నర్మద, బ్రహదేవర సరస్వతి,శ్రీరామ్ రుక్మిణి,తాటి కొండ అనురాధ తది తరులు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్





**-అర్హులకు బెల్టులు, సర్టిఫికెట్ లు ప్రధానం.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

విద్యార్థులకు శారీరిక దృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసం కలగాలి అంటే కరాటే సాధన, ఎక్సర్సైజులు, ఆటలు ఎంతో అవసరం అని టిఆర్ఆర్ స్కూల్ చైర్మన్ వివేక్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని టీఆర్ఆర్ పాఠశాలలో మంగళవారం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్టు విక్టరీ చోటోకాన్ కరాటే అసోసియేషన్ నేషనల్ ప్రధాన కార్యదర్శి యు.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఆర్ఆర్ స్కూల్ చైర్మన్ వివేక్ హాజరయ్యారు. ముందుగా విక్టరీ చోటోఖాన్ కరాటే అసోసియేషన్ ఫౌండర్, బెల్ట్ గ్రేడ్ ఎగ్జామినర్ మల్లికార్జున్ గౌడ్ బెల్ట్ గ్రేట్ టెస్ట్ లు నిర్వహించారు. అనంతరం బెల్ట్ టెస్టుల్లో అర్హత సాధించిన వారికి నూతన బెల్టులు, సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ ఈ టెస్టులో 80 నుండి 90 మంది పాల్గొనగా కె.చంద్రశేఖర్, బి. గీతేశ్వర్ చారి, శ్రీహర్ష రెడ్డి లు బ్లాక్ బెల్ట్ సాధించారన్నారు. విద్యార్థులు నిత్యం కరాటే సాధన చేయాలని, నిత్య సాధన వల్ల మానసిక ఉల్లాసంతో పాటు, క్రమశిక్షణ భావం పెరుగుతుందని అన్నారు. టిఆర్ఆర్ స్కూల్ చైర్మన్ వివేక్ మాట్లాడుతూ విద్యార్థులకు శారీరిక దృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసం కలగాలి అంటే కరాటే సాధన, ఎక్సర్సైజులు, ఆటలు ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఆర్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ వినోద్ గౌడ్, సీనియర్ కరాటే మాస్టర్ ఎం.వెంకటేష్, ఇన్స్ట్రక్టర్స్ వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం








**అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి**

ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలందించాలని జిల్లా పోలీస్ కార్యాలయ ఏ ఓ సతీష్ కుమార్ అన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ అదేశాల మేరకు రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఏ.ఓ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సిబ్బంది చే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఎస్బి,డీసీ ఆర్బి, సిసి ఎస్ ఎస్సై లు శ్రీనివాస్, రజిత, విజయ కుమార్, సీసీ లోహిత్, సూపరింటెండెంట్ నాయిం ,డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత ఎర్రుపాలెం:**

ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 75వ భారత రాజ్యాంగం దినోత్సవ వేడుకలను మంగళవారంఘనంగా నిర్వహించారు. ఎర్రుపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాతు స్వేచ్ఛ సమానత్వం,సౌబ్రాతృత్వం, న్యాయం ప్రజలందరికీ సముచిత స్థానంలో ఉండే విధంగా రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఎంతో గౌరవమైన రాజ్యాంగని రచించి నేటికీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,మీడియా సెల్ చైర్మన్ మల్లె లక్ష్మణరావు, దేవరకొండ రాజీవ్ గాంధీ,క్లస్టర్ ఇంచార్జీలు కడియం శ్రీనివాసరావు,కంచర్ల వెంకట నరసయ్య,గుడిటిబాబురావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు,ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ శ్రీను,జనార్ధన్ ,బోబ్బిళ్ళపాటి బాబురావు, నంద్రు బాబురావు,మోహన్ రావు, దేవరకొండ సుధాకర్



,గుర్రాల పుల్లారెడ్డి,జానకి సేవ, దేవరకొండ అనిల్ కుమార్, జగన్నాథం,పర్వత రెడ్డి, సూరం శెట్టి రాజేష్ ,షేక్ శభాష్, వెంకటేశ్వర్లు, దేవరకొండ భూషణం,శ్రీను తదితరులు పాల్గొన్నారు

## అపస్మారకస్థితిలో గుర్తు తెలియని వ్యక్తి.. కాపాడిన స్థానికులు

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**



కాగజ్ నగర్ పట్టణంలోని ఆదర్శ్ నగర్లో గుర్తు తెలియని వ్యక్తి సబ్ స్టేషన్ వెనకాల పడి ఉన్నాడు. మంగళవారం ఉదయం స్థానికులు గమనించి 108 కు కాల్ చేయడంతో 108 సిబ్బంది అంబులెన్స్ లో స్థానిక యెల్లగౌడ్ తోటలో గల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇతను ఎవరో తెలిస్తే ఆసుపత్రికి వెళ్లి తీసుకుని పోగలరని సిబ్బంది తెలిపారు.

# రైతుల జోలికి వస్తే ఊరుకోం

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**



కాగజ్ నగర్ మండలంలో అంకుసాపూర్ గ్రామ పంచాయతీ భవనానికి, అంగన్వాడీ కేంద్రానికి సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామాల్లో కేంద్రం నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. టైగర్ కారిడార్ పేరిట ఫారెస్ట్ అధికారులు రైతులను చాలా ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచర్ల కుమార్

**అక్షర విజేత అలంపూర్/రాజోలి**



అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పచర్ల గ్రామంలో మాజీ శాసనసభ్యులు ఏఐసిపి కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పచ్చర్ల కుమార్ ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ సన్న రకాలకు బోనస్ 500రూపాయలు తేమశాతం 17 ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320 సాధారణ రకం వరి ధాన్యానికి 2300రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు వారితోపాటు పచ్చర్ల గ్రామ నాయకులు జోగులాంబ ఆలయ ధర్మకర్త విశ్వనాథ రెడ్డి పెద్ద రెడ్డి రజాక్ రంగస్వామి మౌలాలి ఆటో పౌల్ రాజరత్నం గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇంటర్నెట్ బ్యాంకింగ్ లావాదేవీలపై జాగ్రత్తలు వహించాలి..




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

నేటి ఆధునిక యుగంలో సాంకేతిక పరమైన ఆర్థిక లావాదేవీలు పెరిగిపోయాయని, ప్రతి ఒక్కరు ఇంటర్నెట్ బ్యాంకింగ్ లావాదేవీలపై జాగ్రత్తలు వహించాలని ఎస్బిఐ బ్యాంక్ నల్గొండ జిల్లా ఏవో ,డి జీఎం వినోద్ కుమార్ సింహ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కిరాణం ఫ్యాన్సీ మర్చంట్ లో ఎస్బిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యక్తిగత వివరాలను ఓటీపీ నెంబర్లను అపరిచితులకు ఎట్టి పరిస్థితులలో సమాచారం అందజేయవద్దన్నారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్ లావాదేవీల్లో భాగంగా పాస్వర్డ్ తరచూ మార్చాలని, వినియోగదారుడి ఐడి పాస్వర్డ్, పిన్ ఎప్పుడు బహిర్గతం చేయవద్దన్నారు. అపరిచితులు, తెలియని వ్యక్తులు పంపించే ఎలాంటి యాపు లను డౌన్లోడ్ చేసుకోవద్దు అన్నారు. మనకు తెలియకుండానే ఏదైనా లావాదేవీలు జరిగితే వెంటనే యూపీఐ సేవలను తక్షణమే నిలిపివేయాలన్నారు. తక్షణమే 1930 సైబర్ క్రైమ్ కు సమాచారం అందజేయాలన్నారు. ఎస్బిఐ బ్యాంకు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం బ్యాంకు ఖాతాదారుల అనుమానాలను, సమస్యలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ వై ఉపేంద్ర భాస్కర్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కేతిరెడ్డి రంగారెడ్డి ,సెక్రెటరీ ఎస్కే అబ్దుల్లా బ్యాంకు ఖాతాదారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ కమిషన్ చైర్మన్



**అక్షర విజేత కొండపాక**

దొమ్మాట మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మంగళవారం సాయంత్రం పరామర్శించారు. ఆయన సతీమణి అనంతలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపాడు.

## ప్రజానాట్యమండలి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

డిసెంబర్ 2 3 4 తేదీలలో జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మభిక్షం భవన్లో జరిగే ప్రజానాట్యమండలి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మభిక్ష%శ్% భవన్లో పట్టణ కార్యవర్గ సమావేశానికి హాజరై మాట్లాడుతూ కళ కళ కోసం కాదని, కళ కాసుల కోసం కాదని, కళ ప్రజల కోసమని చాటి చెప్పి భారతదేశంలోనూ, తెలంగాణలోనూ జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచింది తెలంగాణ ప్రజానాట్యమండలి అని అన్నారు. దేశంలోనూ మెజారిటీ ప్రజల వ్యవసాయ ఆధారంగా జీవిస్తున్నారని, అలాంటి వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలు తెచ్చి వ్యవసాయన్ని కార్పొరేటికరణ చేసేందుకు ప్రయత్నించగా వామపక్ష రైతులు, సంఘాలు, ప్రజా కళాకారులు బలమైన ఉద్యమం నడిపి ఎన్డీఏ కూటమి కుట్రలను తిప్పికొట్టగా జాతికి దేశ ప్రధాని క్షమాపణ చెప్పి కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను సంహరించుకునేలా చేయడంలో ప్రజా కళాకారుల పాత్ర ఎంతో ఉత్తమమైనదని కొనియాడారు. రేగట్టి లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి భూరా వెంకటేశ్వర్లు, శ్యామల అశోక్ కుమార్, పేంద్ర కృష్ణ, దీకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శివాజివిగ్రహ ప్రతిష్టాపనకు విరాళాం



అక్షర విజేత నారాయణపేట / ఉట్కూర్

మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు దాతగా మాజీ సర్పంచ్ మలిపాటేల్ రవీందర్ రెడ్డి 2.50.000 రూ. విరాళం శివాజీ సేన కమిటీ సభ్యులకు అందజేశారు. రవీందర్ రెడ్డి కి గ్రామస్తులు కమిటీ తరుపున ధన్యవాదములు తెలిపారు...

## విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి



అక్షర విజేత కొండపాక

ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని గురుకుల పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు చిట్యాల నరసింహులు టీ ఆర్ జీ పిఎ రాష్ట నాయకులు సానాది నరసింగ రావు అన్నారు కొండపాక మండలం మంగళవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని చౌదరి శైలజ (14) ఇటీవల అస్వస్థతకు గురై, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించిన సంఘటన సమాజాన్ని విషాదంలో ముంచెత్తిందన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గిరిజన ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలపై ముందుగా స్పందించడం, తగిన చర్యలు తీసుకోవడం ప్రతి విద్యా సంస్థ బాధ్యతన్నారు.

## మహిళల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుంది...



అక్షర విజేత కడెం :

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడమ బొజ్జు అన్నారు. మంగళవారం ఐకెపి సభ్యులకు పౌల్ట్రీ పథకం కింద నాటు కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళతో పాటు రైతుల అభివృద్ధికి కృషి చేస్తుందని దానికి నిదర్శనమే కడెం ప్రాజెక్టు కూడికతీత కడెం ప్రాజెక్టు మరమ్మత్తుల పనులు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దక్కుతుంది అన్నారు. కడెం ప్రాజెక్టు పూడికతీత పనులు రాష్ట్రంలోనే పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం మనందరికీ సంతోషకరమైన విషయం అన్నారు. ప్రాజెక్టులో నీరు ఉన్నందున రైతులు రబీ పంటలు సాగు చేసుకోవాలన్నారు. సాగునీరు కాళీ అవుతున్న ప్రదేశంలో మాత్రమే పూడికతీత పనులు చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి, ఎంపీడీవో అరుణ, ఎంపీఓ కవి దాస్, ఏపీవో రాజారామ్, ఐకెపి సిబ్బంది, స్వామి,లింగన్న,నరసయ్య, విక్రమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలి

### -2022 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

### - పేర్ల నాగయ్య, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, సయ్యద్ హుస్సేన్ టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ మంగళవారం సూర్యాపేట శంకర్ విలాస్ సెంటర్లో అఖిలభారత ప్రగశీల వ్యవసాయ కార్మిక సంఘం,టి యు సి ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకపక్ష నిర్ణయాలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక బడ్జెట్ను ప్రవేశపెట్టి ప్రజల పైన విపరీతమైన భారం మోపిందని ఆరోపించారు. అన్ని రకాల వస్తువులపై పన్నుల భారం వేయడం మూలాన సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయి దినసరి కూలీలకు పూట గడవడం కష్టంగా మారిందని ఆవేదన చెందారు. అదేవిధంగా నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకువచ్చి కార్మికులపై పని భారం మోపుతూ, శ్రమ దోపిడీకి ద్వారం తెరిచిందని అన్నారు. శ్రమ దోపిడీకి గురవుతున్న వేతన జీవుల ఆకలి తీర్చే టందుకు ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింపజేసి 14 రకాల ముఖ్యమైన వంట వస్తువులను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందించాలన్నారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించడంతోపాటు వ్యవసాయ ఉత్పత్తులకు ధర ఏసి 2о50% ఉండేలాగా చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు హయ్యర్ పెన్షన్ చెల్లించాలని కూడా డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కనీస వేతనం 26 వేల రూపాయలు, పెన్షన్10000 రూపాయలు అందరికీ చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పరిమినెంట్ చేయాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ప్రభుత్వ రంగ సంస్థల ఖాళీలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వెయ్యడాన్ని నిలుపుదల చేయాలి, సింగరేణి కి నేరుగా గనులు కేటాయించాలి . ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నరసన్న, టి యు సి ఐ నాయకులు సయ్యద్ హుస్సేన్, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, సంతోషిమాత, సూరం రేణుక,జయమ్మ, ఉపేందర్, జానయ్య,సాయబుస్సేన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష దివాస్ కార్యక్రమం విజయవంతం పై సన్నాహక సమావేశం







### - గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

అక్షర విజేత గద్వాల్ ప్రతినిధి

ఈనెల 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలి.మాజీ ఎమ్మెల్సీ,దీక్ష దివాస్ జిల్లా ఇంచార్జ్ కర్నె ప్రభాకర్.తెలంగాణ వచ్చుడో.కేసీఆర్ సచ్చుడో" అని నినదించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు ఇది.కావున జిల్లా కేంద్రంలో జరిగే దీక్ష దివస్ కార్యక్రమం విజయవంతం చేయడానికి జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం లో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మరియు జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ,దీక్ష దివాస్ జిల్లా ఇంచార్జ్ కర్నె ప్రభాకర్ జిల్లా పార్టీ నాయకులతో కలిసి,సమీక్షా సమావేశం నిర్వహించారు.నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొక్కసారి యాది చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నవంబర్ 29న గద్వాల జిల్లా కేంద్రంలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిద్దాం స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శు భదినం.ఈ సందర్భంగా నవంబర్ 29వ తేదీన దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించవలసిన విధివిధానాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు గుర్తు చేయాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,డా.కురవ విజయ్ కుమార్, అంగడి బస్వరాజు,మోనేష్,ఆతుకూరి రెమహన్,పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,ఆర్.కిషోర్,రవి ప్రకాష్ గౌడ్,గుమ్మ గోవర్ధన్,దుబాన్న,సంకాపురం రాముడు,కురవ ప్రేమలత పల్లయ్య,శేఖర్ నాయుడు,తిరుమలేష్, టి ఆర్ ఎస్ వెంకటేష్, ఎస్.రాము,అన్ని మండలలాల నుండి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నియంతలా రేవంత్ రెడ్డి

### -రైతులతో పెట్టుకొని ప్రధాని నరేంద్ర మోడీనే తట్టుకోలేదు..నువ్వెంత రేవంత్

### -ఢిల్లీకి 28 సార్లు వెళ్లినావు..28 రూపాయలు కూడా తేలే

### -బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:



తెలంగాణకు నియంతలా రేవంత్ రెడ్డి మారాడని, రైతులతో పెట్టుకున్న ప్రధాని నరేంద్ర మోడీనే తట్టుకోలేదని, ఈ నియంత రేవంత్ రెడ్డి ఎంత అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు ఘాటు విమర్శలు చేశారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సింది పోయి ఎలా ప్రతిపక్షాన్ని నీరుగార్చాలో..ఎలా బురద జల్లాలో..బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు ఎలా పెట్టాలో అని ఆలోచిస్తున్నారే తప్ప ప్రజల మేలుకోరే పనులు ఏమి చేయడం లేదన్నారు. అసలు కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో జరిగినటువంటి సంఘటనలో అక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అల్లుడికి ఉపయోగంగా ఉండే విధంగా ఫార్మా పేరుతో రైతుల భూములను తీసుకోవడం వల్ల గిరిజన రైతులు ఎదురు తిరగడం జరిగిందని, అలాగే గిరిజన రైతులు ఎన్ని ఆందోళనలు చేపట్టిన ముఖ్యమంత్రి ఒక్కసారి కూడా వెళ్లి మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ నియంతలా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నాడని, ఆనాడు రైతుల జోలికి వచ్చి ప్రధానమంత్రి నల్ల చట్టాలను తీసుకువస్తే రైతుల నిరసనను తట్టుకోలేక తిరిగి నల్ల చట్టాలను వెనుకకు తీసుకున్నాడని, మరల రేవంత్ రెడ్డి కూడా రైతు జోలికి వస్తున్నాడని, అదే బుద్ధి మీకు మళ్లీ రైతులు చెప్తారన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి 28 సార్లు వెళ్లాడని కనీసం 28 రూపాయలు కూడా తేలేదని, ప్రతిసారి ఢిల్లీకి వెళ్లి కాలయాపన చేస్తున్నడే తప్ప..ప్రజలకు మేలు కలిగే ఏ విషయాల్లోనూ ముందుకు వెళ్లడం లేదన్నారు. ఇవాళ లగచర్లలో జరిగింది రేపు రాష్ట్రంలో ఎక్కడైనా జరగొచ్చని, లగచర్లలో 9 నెలలుగా దళిత, గిరిజన రైతులు ఆందోళన చేస్తుంటే ముఖ్యమంత్రి ఏం చేస్తున్నాడని, కనీసం వాళ్ళతో మాట్లాడేందుకు కూడా ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. రైతులకు సహాయం ఇవ్వని రేవంత్ ఢిల్లీకి మాత్రం క్యూ కడుతున్నాడని, సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలోనే తిరుగుబాటును ఎదుర్కొంటున్నాడని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి మహారాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారని, అక్కడికి వెళ్లి ఏదో చేస్తామని చెబితే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను అమలు చేసి చూపించాలని, రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులపై, కార్యకర్తలపై కేసులు పెట్టి వారిని భయభ్రాంతులకు గురి చేయడం సిగ్గుమాలిన చర్య అని ఆయన అన్నారు.

# జర్నలిస్టుల పట్ల దురుసుగా ప్రవర్తించిన డీఈఓ పై చర్యలు తీసుకోవాలి

**-థాయిలాండ్ పర్యటించిన ఉపాధ్యాయులను రక్షించడం కోసమేనా దురుసు ప్రవర్తన.!**

**-జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పలు జర్నలిస్ట్ సంఘాల నాయకులు.**

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా : జర్నలిస్టుల పట్ల దురుసుగా ప్రవర్తించిన జిల్లా విద్యాశాఖ అధికారి కె. అశోక్ కుమార్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని జర్నలిస్టు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్న విద్యాశాఖ అధికారి కార్యాలయానికి కొంతమంది విలేకరులు వెళ్ళారు. సోమవారం పత్రికలలో వచ్చిన ఒక వార్త విషయమై, అనుసంధానంగా వారి వివరాలు అడగడం కోసం కార్యాలయానికి వెళ్ళగా, జిల్లా విద్య శాఖ అధికారి కె. అశోక్ కుమార్ విలేకరులపై మాటల దాడి చేశారు. నువ్వేమైనా ఆఫీసర్ వా, ఇన్వెస్టిగేటర్ వా.. లేకపోతే సిఐడి వా.. ఏ గమ్మునుండు.. ఎవడే నీకు రిపోర్టర్ గా ఇచ్చింది. ఆఫీసులలోకి వచ్చి సమాచారం అడగమన్న రైట్స్ మీకు ఎవరిచ్చారు.? ఏమి రాసుకుంటావో రాసుకో పో.! మీపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానంటూ బెదిరింపులకు దిగడమే కాకుండా ఆఫీస్ నుంచి బయటికి వెళ్ళు అనే విధంగా ప్రవర్తించారు. ఇదే విషయమై పలువురు జర్నలిస్టులు డీఈఓ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు వినతి పత్రం ఇచ్చారు.



అనంతరం జర్నలిస్ట్ సంఘ నాయకులు మాట్లాడుతూ... థాయిలాండ్ లో పర్యటించిన ఉపాధ్యాయుల వివరాలు అడిగితే ఒక్క ఉపాధ్యాయుడు వివరాలు చెప్పి, మిగతా ఇద్దరు ఉపాధ్యాయులను వివరాలు ఇవ్వకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. డీఈవో అశోక్ పై గతంలో అనేక అవినీతి ఆరోపణలు వచ్చినా, ఈ అధికారిని మార్చకుండా విద్యాశాఖలో తిష్ట వేసి కూర్చున్నాడని పేర్కొన్నారు. ఏ శాఖలోనైనా మంచి, చెడు రెండు ఉంటాయని వాటిని ఉన్నదున్నట్టు రాయడమే జర్నలిస్టుల పని అన్నారు. జర్నలిస్టులు వివరాల కోరితే తప్పుడు సమాచారం ఇచ్చిన డి ఈ ఓ పై ఉన్నతాధికారుల చర్యలు తీసుకోవాలని కోరారు. కథనంలో భాగంగా విలేకరులు జిల్లా అధికారికి ఫోన్ ద్వారా వివరణ కోరినప్పుడు, వివరణ ఇవ్వకపోవడం డీఈవో నియంతృత్వ వైఖరికి నిదర్శనం అన్నారు. పత్రిక విలేకరులకు ఇన్వెస్టిగేషన్ కథనాలు రాసే స్వేచ్ఛ లేదా అని, ఇలాంటి అధికారులు వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై బెదిరింపులకు దిగడం సరికాదన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ విచారణ చేసి తగు న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల పై దురుసు ప్రవర్తన మానుకోకపోతే, తగిన గుణపాఠం తప్పదు అన్నారు. పత్రికా విలేకరులపై ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే జర్నలిస్టులంతా ఉద్యమం చేస్తామంటూ హెచ్చరించారు. ఈ సంఘటనపై జర్నలి సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వజ్జ వీరయ్య యాదవ్,ఐతగాని రాంబాబు గౌడ్,ఎస్. సైదులు,బంటు కృష్ణ, శ్యామ్ సుందర్ రెడ్డి, పాల్వాయి జానయ్య,బ్రమ్మచారి,శిగ సురేష్ గౌడ్, శ్రీనివాస్, మోత్కూరి మధు,రామకృష్ణ,నాగరాజు,ఎరుకల సైదులు గౌడ్,రాంబాబు (బాచి),మామిడి శ్రావణ్,వెంకన్న,ప్రవీణ్ అహ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాధవరెడ్డి ఎమ్మెల్సీ లు బసవరాజు సారయ్య ఆలుగువెల్లి నర్సిరెడ్డి.



అక్షర విజేత నర్సంపేట/

సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు అవుతారు అని ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు నర్సంపేట నియోజకవర్గం లోని శివాని గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య,అలుగుబెల్లి నర్సిరెడ్డి,కలెక్టర్ సత్యశారద ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సాంకేతిక పరిశోధనల ద్వారా వ్యవసాయ,ఆరోగ్య,పరిశు భ్రత,రవాణా వంటి అవసరాలను సునాయాసంగా ఉపయోగించే విధంగా ఉంటుందని అధిక దిగుబడులు వైజ్ఞానిక అవసరాలను పరిశోధనల ద్వారా సులభతరం చేసుకోవచ్చని భవిష్యత్తులో ఆర్థికంగా పరిపుష్టత సాధించవచ్చని ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్య,వైద్యశాఖ అధికారులు,చైర్మన్లు కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు, పాల్గొన్నారు. ల

## జైనుర్ మండలం జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో షెడ్ నిర్మాణ నికి భూమి పూజ చేసిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ విశ్వనాత్ రావు



అక్షరవిజేత,జైనూర్ :

ప్రజా పాలన విజయ ఉత్సవాల సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో షెడ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ రావు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో అభివృద్ధి చెందితే అనీ రంగాలలో అభివృద్ధి చెన్దుతాయి అన్నారు. విద్యార్థుల సౌకర్యం కొరకు షెడ్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ,ఏపీఎం,ఏపివో, మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ ముఖీద, నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.



# గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం








**-రోడ్ల నిర్మాణానికి 20 కోట్ల 86 లక్షల రూపాయల నిధుల మంజూరు**

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

అక్షర విజేత పటాన్చెరు

నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన వారోత్సవాలలో భాగంగా సి ఆర్ ఆర్ పథకం ద్వారా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలో నూతన రోడ్ల నిర్మాణానికి 20 కోట్ల 86 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నందిగామ నుండి బానూరు గ్రామం వరకు కోటి రూపాయలు అంచనా వేయడంతో నిర్మించి తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం నందిగామ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 50వేల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, గోపాల్,. శ్రీశైలం యాదవ్, ఎంపీడీవో యాదగిరి, పంచాయతీరాజ్ విభాగం డి ఈ సురేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## లింగాపూర్ వైన్స్ రగడ పై ఎక్సైజ్ ఎస్సై విచారణ



అక్షరా విజేత కడెం:

మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఉన్న వైన్స్ యజమాని ప్రజలకు ఇబ్బంది కలగకుండా వైన్స్ నిర్వహించుకోవాలని ఎక్సైజ్ ఎస్సై అభిషేక్ అన్నారు. గత వారం రోజులుగా మందుబాబులు తప్ప తాగి ఇండ్ల ముందు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదులు చేసిన విషయం తెలిసిందే మంగళవారం ప్రజల తో కలిసి విచారణ చేసిన ఎక్సైజ్ ఎస్సై ప్రజలకు ఇబ్బంది కలగకుండా వైన్స్ యజమాన్యం నడుచుకోవాలని అవసరమైతే ఒక ఉద్యోగి నియమించుకొని పక్కవారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.. ఆయన వెంట ఎక్సైజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు..

# పేద ప్రజల పెన్నిధి....గ్రామీణ వైద్యుడు డాక్టర్ గోపి

**-వైద్య వృత్తిలో హాఫ్ సెంచరీ....**

**-అయిదు దశాబ్దాలుగా వైద్య వృత్తి లో సేవలు అందిస్తూ....**

అక్షర విజేత బోనకల్ :

వైద్యో నారాయణ హరి... మనిషికి కూడు, గూడు, గుడ్డ ఎంత ముఖ్యమో దానితోపాటు వైద్యం కూడా అంతే అవసరం. అత్యవసర సమయాల్లో తమకు వైద్యం అందించి తమ ప్రాణాలు కాపాడే వైద్యుడిని ఏ కులం వారైనా ఏ మతం వారైనా దేవుడితో సమానంగా చూస్తారు. అలాంటి పవిత్రమైన వైద్య వృత్తిని చేపట్టి గ్రామీణ వైద్యుడిగా గత యాభై సంవత్సరాలుగా మండల పరిధిలోని రావినూతల గ్రామంలోని ప్రజలకు తన వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు డాక్టర్ గోపి పై అక్షర విజేత ప్రత్యేక కథనం... బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన కొంగర గోపి 1972 సంవత్సరంలో కృష్ణాజిల్లా వత్సవాయి లోని చంద్రశేఖర్ అనే వైద్యుడు దగ్గర వైద్యం నేర్చుకొని రావినూతల గ్రామంలో వైద్య సేవలు ప్రారంభించి నాటి నుండి నేటి వరకు గ్రామ ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తూ తమ వైద్య సేవలను కొనసాగిస్తున్నారు. పాము కాటు, పురుగుమందు సేవించడం,గుండె నొప్పి, ప్రమాదాలలో గాయపడిన వారికి, గర్భిణీలకు పురిటి నొప్పులు లాంటి సంఘటన లో అతి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నవారికి తను ప్రథమ చికిత్స అందించి, తదుపరి ఖమ్మం లాంటి పట్టణాలకు తీసుకువెళ్లి మెరుగైన వైద్యం అందించి పలువురు ప్రాణాలు కాపాడిన సంఘటనలు చాలవున్నాయి. అలాగే దగ్గు జలుబు జ్వరం లాంటి చిన్నచిన్న వాటికి వైద్యం అందిస్తూ గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ గ్రామ ప్రజలందరూ గోపి డాక్టర్...మా డాక్టర్ అనుకునే లాగా చేసుకున్నారు.. ప్రజలకు పరిసర పరిశుభ్రత అవగాహన కలిగిస్తూ..వుంటారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపి మాట్లాడుతూ... గత 50 సంవత్సరాలుగా ప్రజలకు వైద్యం అందిస్తూ



చాలా సంతృప్తి చెందానని, సుదీర్ఘకాలం నేను ఈ వృత్తిలో కొనసాగేందుకు నా సతీమణి మల్లీశ్వరి సహకారం మరువలేనిదని, నాకు ఇష్టమైన వైద్యరంగం లో నా కుమారుడు, కూడా ఉండాలని తనని మెడిసిన్ చదివించానని తను ప్రస్తుతం హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ లో ఎమ్మెస్ సర్జన్ గా సేవలందిస్తున్నాడని తెలిపారు. ఇన్ని సంవత్సరాలుగా తనను ఆదరించిన రావినూతల గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవలలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



అక్షర విజేత నర్సంపేట/

దుగ్గొండి మండలంలోని మందపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య,అలుగుబెల్లి నర్సిరెడ్డి,ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తునామన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఎంజి ఎన్ ఈ ఆర్ ఎస్ కింద రూపాయల పనులను ప్రారంభించుకోవడం శుభపరిణామం అన్నారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆర్డీవో,ఇతర ఉన్నతాధికారులు,మండల అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం స్ఫూర్తిగా గ్రామాల అభివృద్ధి



## -రోడ్డు నిర్మాణం పళ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

అక్షర విజేత కొండపాక

రాజ్యాంగం కల్పించిన అవకాశాల స్ఫూర్తిగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు. మంగళవారం కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలు మన ఊరిలో పనుల జాతర రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా దుద్దెడ శివారులోని రైల్వే ట్రాక్ నుంచి బందారం వరకు కిలోమీటరున్నర మట్టి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా మంచిగ విధులు నిర్వహించిన గ్రామ పంచాయతీ మల్టి పర్పస్ వర్కర్స్ ఈజిఎస్ కూలీలనను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వసతులను పెంచేందుకు ఎంఎన్ఆర్ఇజిఎస్ ద్వారా వ్యవసాయ, వ్యవసాయేతర పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధుల భాగస్వాములను చేసి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్తమ సేవలందించిన గ్రామపంచాయతీ వర్కర్స్, వంద రోజులు పని దినాలను పూర్తి చేసుకున్న ఉపాధి హామీ కూలీలను, మొక్కలను సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించడంలో కృషి చేసిన ఉపాధి హామీ కూలీలను సన్మానించారు .ప్రజాపాలన ప్రజా దినోత్సవం , మన ఊరిలో పనుల జాతర రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పీటికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, సెట్విన్ అధికారి అమినా, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి చక్రపాణి, ఉపాధిహామీ కూలీలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి

## -బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు డిమాండ్

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

ప్రైవేటు రంగంలో కూడా బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో... ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరిస్తున్న నేటి తరుణంలో, ప్రభుత్వ ఉద్యోగాలు దొరకటం గగనం అయిపోతున్నదని ఎన్నికల సందర్భంగా బూర్జువా పార్టీల వారు ఏడాది కోటి ఉద్యోగాలు ఇస్తామని ఒక పార్టీ, ఇంటికో ఉద్యోగం ఇస్తావని మరొక పార్టీ కేంద్రంలో రాష్ట్రంలో తిష్ట వేసి నిరుద్యోగులను మోసం చేశాయని అంతేకాక దేశవ్యాప్తంగా అనేక ప్రైవేటు కంపెనీలు పుట్టుకొచ్చాయని, వాటిల్లో ఉద్యోగం సంపాదించే విషయంలో కూడా తీవ్రమైన పోటీ ఉన్నదని ఆర్థికంగా బలంగా ఉన్న అగ్రవర్ణాల వారు డొనేషన్ ద్వారా సీట్లు కొని పట్టాలు తెచ్చుకొని ఉద్యోగాలు కొల్లగొడుతున్నారని, కాబట్టి ప్రైవేటు రంగంలోకూడా రిజర్వేషన్ ఏర్పాటు చేసి అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలాప్రభుత్వాలు చొరవ చేయాలని, జనాభా దామాషా ప్రకారం ఉద్యోగాల కల్పన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అందుకు అవసరమైతే రాజ్యాంగ సవరణ చేయాలని, అలాగే పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్రం చేపట్టబోయే జన గణన లో కులగణన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు పారిశ్రామిక పాలసీలలో అన్ని అంశాల్లో ఇన్పుట్ సబ్సిడీ కేటాయింపులలో కనీసం 50% కేటాయించాలని బీసీ మహిళలకు 50% కేటాయించాలని, బీసీ కుల వృత్తుల ఆధునీకరణకు ఇతర రంగాలలో బీసీల ఆర్థిక ఎదుగుదలకు బీసీలకు ప్రత్యేక సబ్ ప్లాన్ కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# కేసులు, పిర్యాదులు పెండింగ్ ఉంచకుండా పని చేయాలి







**జిల్లా పోలీస్ కార్యాలయం, సూర్యాపేట. 26/11/2024.**

**- ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి.**

**- యాంటీ ర్యాగింగ్ కార్యక్రమాలు, సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.**

**-సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా పోలీసు అధికారులతో ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ పోలీసు అధికారుల నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కేసులు, పిర్యాదులు పెండింగ్ లేకుండా పని చేయాలని, నాణ్యమైన దర్యాప్తు చేయాలి, పిర్యాదులపై త్వరగా స్పందించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా కార్డన్ అండ్ సెర్చ్ లు, తనిఖీలు, పటిష్టమైన పెట్రోలింగ్, పోలీస్ బీట్స్ నిర్వహించాలని, అనుమానితుల కదలికలు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని తెలిపినారు. ర్యాగింగ్ లాంటి చట్టవ్యతిరేక సంఘటనలు జరగకుండా కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలి, ర్యాగింగ్ నిరోధక చట్టాల గురించి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలి అన్నారు. సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి అపరిచితులు వ్యక్తిగత బ్యాంక్ ఖాతా వివరాలు చెప్పవద్దు. అపరిచితులు ఎవరైనా ఫోన్ చేసి విరాళాలు, బహుమతులు ఇస్తాం అంటే నమ్మివద్దు అని కోరారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. పోలీసు వాహనాల నాణ్యతను పరిశీలించారు, వాహనాలు కడిషన్ లో ఉండాలని తెలిపారు.

**షీ టీం అవగాహన పోస్టర్ అవిష్కరణ.**

మహిళా భద్రత, రక్షణకు సంబంధించి షీ టీం అవగాహన పోస్టర్లను ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఈరోజు తన కార్యాలయం నందు ఆవిష్కరించారు. మహిళా భద్రత రక్షణ విషయంలో జిల్లాలో షీ టీం పోలీస్ సిబ్బంది పని చేస్తున్నారు అని తెలిపినారు. కోదాడ, సూర్యాపేట సబ్ డివిజన్ ల పరిధిలో షీ టీం ఆధ్వర్యంలో మహిళా, విద్యార్థుల భద్రత, చట్టాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు. షీ టీం సిబ్బంది బాగా పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డీస్పీ రవి , డీసీర్బ్ డీస్పీ మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డీస్పీ శ్రీనివాస రావు, ఆర్ డీస్పీ నరసింహా చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, డీసీర్బ్ ఇన్స్పెక్టర్ హరిబాబు, జిల్లాలో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, సురేందర్ రెడ్డ, రజిత రెడ్డి, రాము, రామకృష్ణా రెడ్డి, శ్రీను, రఘువీర్ రెడ్డి, చరమంద రాజు, లక్ష్మీనారాయణ, ఎస్సై లు, డీసీర్బ్ , ఐటీ కోర్ సిబ్బంది ఉన్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం మందిరంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అధికారులు జిల్లా కలెక్టర్ సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్ర భారతం కోసం పోరాటం చేసిన తర్వాత లిఖిత పూర్వకంగా రాజ్యాంగం ఉండాలని సభలో తీర్మానం చేసి చైర్మెన్ గా బాబా సాహెబ్ అంబేద్కర్ ను నియమించడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో రాజ్యాంగాలను చదివిన తరువాత మన దేశాన్ని నడిపించటానికి భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేయడం జరిగింది, మనం భారత రాజ్యాంగం గురించి అందరికీ తెలవాలని భారత రాజ్యాంగం దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. చాలా ముఖ్యమైన అంశాలు ఉన్నాయి ప్రతి ఒక్కరు 21 పేజీలో ఉన్న రాజ్యాంగాన్ని అందరు చదవాలని 1949 నవంబర్ 26న మనము మనకోసం మనం ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగం, స్వాతంత్రం వచ్చిన తర్వాత రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం ప్రపంచంలో ఎన్ని దేశాల్లో అభివృద్ధి జరుగుతుంది అవి ఇప్పుడు ఎలా ఉన్నవి, మన భారతదేశ అభివృద్ధి ఎలా ఉందో మనము చూడవచ్చు అని తెలిపారు. శాసనమండలిలో పొందుపరిచిన చట్టాలు అమలుకు అందరం కృషి చేయాలని ,మనకి ఉన్న బాధ్యతలు చిన్నవి కావాలని, మన ద్వారా అందరికీ ఉపయోగం జరగాలని, ఈ విషయంలో అందరం సమానమే అని కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట జిల్లాను అగ్ర స్థానంలో నిలవటానికి మనమందరం కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నుండి సకిలం రాజేశ్వరరావు, బిఆర్ఎస్ నుండి సత్యనారాయణ ,జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణకు ఎవరూ అడ్డు వచ్చినా సహించేది లేదు..

**-అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానించేలా వ్యవహరిస్తున్న మాలలు..**

**-వివేక్ వెంకటస్వామి డబ్బు, హెూదాతో అడ్డుకోవాలనుకుంటే మేమెంటో చూపిస్తాం..**

**-మనమంతా కలసి ఉంటేనే రాజ్యాధికారాన్ని సాధిస్తాం..**

**-టి ఏమ్మార్పిస్ విజయోత్సవ సభలో టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజుమాదిగ..**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి



గత 30 సంవత్సరాలుగా మాదిగ, మాదిగ ఉపకులాలకు అందాల్సిన రిజర్వేషన్ ఫలాలను మాలలే అనుభవించారని నేడు మాదిగ మాదిగ ఉపకులాలకు రాజ్యాంగ ఫలాలు అందించేందుకు సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు ఇచ్చిందని ఎవరైనా అడ్డుకుంటే సహించేది లేదని టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ అన్నారు. మంగళవారం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ధర్మం గెలిచిన టీఎమ్మార్పీఎస్ విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు ఇచ్చినందుకు టీఎమ్మార్పీఎస్ విజయోత్సవ సభలు పెడుతుంటే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అంటూ మాలలు డిసెంబర్ 1న బహిరంగసభ పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జిల బెంచ్ ఎస్సీ వర్గీకరణను కొట్టివేసిందని ఆనాడు మేం ఏమి మాట్లాడలేదని నేడు సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తులతో వేసిన బెంచ్ అనుకూలంగా తీర్పు ఇస్తే మాలలు వ్యతిరేకించడం అంబేద్కర్ ను , రాజ్యాంగాన్ని అవమానించడమేనని అన్నారు. సమాజంలో ఎంత జనాభా ఉంటే అంత రిజర్వేషన్ ఉండాలని రిజర్వేషన్ అందిన వారు ఉద్యమంలో వెనుకుంటారని అందని వారు ముందుంటారన్నారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఎలా విడిపోతారో అలాగే తాము ఎబిసిడిలుగా విడిపోవాలనుకుంటున్నామని అందులో తప్పేముందన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి డబ్బు, హెూదా, మీడియాతో మాలలను ఊసిగొల్పుతూ ఎస్సీ వర్గీకరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాడని ఎవరూ అడ్డుపడిన ఎస్సీ వర్గీకరణ ఆగదన్నారు. బహిరంగ సభలు పెట్టి ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, సుధాకర్ లు ఆపాలని చూస్తే మీ మీ నియోజకవర్గాల్లో రాబోవు రోజుల్లో ఒక్క మాదిగ ఓటు కూడా మీకు వేయనియ్యమన్నారు. ఎబిసిడి వర్గీకరణ న్యాయమైన డిమాండ్ కాబట్టే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఎస్సీలమంతా కలసి ఉంటే రాజ్యాధికారం సాధిస్తామని మాదిగలది, మాదిగ ఉపకులాలది మాకే కావాలంటే మాత్రం ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. అంతకు ముందు ఖమ్మం క్రాస్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద టీఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి టీఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సిరసనోళ్ళ బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాషపంగు సత్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు జానయ్య, గండి బాలరాజు, రామస్వామి, కొత్తపల్లి వెంకన్న, సింగపాటి జంగయ్య, మామిడి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పాతకొట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్, నియోజకవర్గ ఇంచార్జి పిడమర్తి కమల్, మహిళా అధ్యక్షురాలు మాతంగి కళమ్మ, కత్తి సుజాత, కాసర్ల సుధాకర్, యల్క బాలరాజు, నర్సింహ్మా, వగ్గు వెంకన్న తదితరులు ఉన్నారు.

# కార్మికుల కూలీరేట్లను పెంచాలి,

**-కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలి,**

**-కామ్రేడ్ మోడం మల్లేశం, ఏఐఎఫ్ టి యు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.**

అక్షర విజేత నర్సంపేట/

నర్సంపేట వివిధ రంగాలలో పనిచేయుచున్న హమాలీ,తదితర కార్మికుల కూలీరెట్ల ఒప్పందం ఈనెల 21వ తేదీతో ముగుస్తున్నందున, పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా హమాలీల తదితర కార్మికుల కూలీరేట్లను ప్రస్తుతం ఇస్తున్న రేట్లపైన 50 శాతం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ,మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్,అనుబంధం ఏఐఎఫ్ టి యు న్యూ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని సంఘం కార్యాలయంలో మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐఎఫ్టియు న్యూ అనుబంధం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగినది.అనంతరం కార్మికులను ఉద్దేశించి ఏఐఎఫ్టియు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం ఈ సందర్భంగా మాట్లాడటం జరిగినది.వివిధ రంగాలైన రైస్ మిల్స్, కాటన్ జిన్నింగ్ మిల్స్, వ్యవసాయ మార్కెట్, కూరగాయల మార్కెట్, కోల్డ్ స్టోరేజీలు, గోదాములు, ఐరన్ షాప్స్, కిరాణా షాప్స్, పెట్రోల్ బంకులు, భవన నిర్మాణ కార్మికులు, టెక్స్టైల్స్ ఫ్లై యాష్ బ్రిక్స్ కార్మికులు, ఇటుక బట్టి కార్మికులు మున్సిపల్ కార్మికులు,తదితర రంగాలలో ఇండస్ట్రీలలో పనిచేయుచున్న హమాలీ కార్మికులు, తదితర కార్మికులు, తమ కూలి రేట్లు మరియు వేతనాల పెంపు విషయంలో, గత రెండు సంవత్సరముల క్రితం చేసుకున్న ఒప్పందం డిసెంబర్ 21వ తేదీతో ముగుస్తున్నందున, పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం అధికార యంత్రాంగం, జిల్లా కలెక్టర్,లేబర్ కమిషనర్, ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుతం ఇస్తున్న కూలీరెట్ల పైన, వేతనాల పైన 50% పెంచాలని డిమాండ్ చేస్తున్నాము. హమాలీ కార్మికులకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి ఈ ఎస్ఐ సౌకర్యం కల్పించాలి. 50 సంవత్సరములు నిండిన కార్మికులకు 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలి. ఇండ్లు లేని నిరుపేద హమాలి, ఇతర కార్మికులకు ప్రభుత్వమే పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ బస్తాలను నిషేధించాలి. పని ప్రదేశాలలో కార్మికులకు త్రాగు నీరు, టాయిలెట్స్ తదితర సౌకర్యములు కల్పించాలి. వలస కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకునే యజమానులపై చర్యలు తీసుకోవాలి,ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పనిచేస్తున్న వలస కార్మికులకు సైతం ఇక్కడ అమలవుతున్న ఒప్పందపు కూలి వేతనాలను వారికి చెల్లించాలి. అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తెచ్చి కనీస వేతనాలు అమలు చేయాలి.భారతదేశంలోని కార్మికులు వందల సంవత్సరాలకు పైగా సంఘర్షణలు పడి పోరాటాలు చేసి జీవితాలను బలి పెట్టి ప్రాణ త్యాగం చేసి అనేక హక్కులను వాటిని నమోదు చేసిన చట్టాలను సాధించుకున్నారు. అలాంటి 44 రకాల కార్మిక చట్టాలను సవరణ చేసి, నాలుగు కోడులుగా మార్చివేసి, కార్మికుల హక్కులను కాలరాచివేసి, కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును, కార్మికులు వేతనాల పెంపు కోసం పని పరిస్థితుల మెరుగు కోసం, సమ్మె చేసుకునే హక్కును హరించివేయటం. ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచటం. ఈ విధానాలన్నీ దేశంలోని కార్మిక వర్గ శ్రమను, సామ్రాజ్యవాద పెట్టుబడిదారుల, బహుళ జాతి కంపెనీలకు కారు చౌకగా కార్మిక వర్గ శ్రమను దోచిపెట్టడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కోరుకుంటున్నది, కావున ఇవన్నీ కార్మిక వ్యతిరేక విధానాలు. వీటిని వెంటనే కేంద్ర ప్రభుత్వం విరమించుకుని గత కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేస్తూ. ఇంకా కార్మిక ప్రయోజనాలను కాపాడుటకు ముందుకు రావాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నామని, కార్మిక వర్గం తమ హక్కులను నిలబెట్టుకోవడానికి, సాధించుకోవడానికి, నిరంతర పోరాటాలను కొనసాగించాలని కార్మిక వర్గానికి పిలుపునివచ్చారు. ఈ కార్యక్రమంలో మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రుద్రారపు ఎల్లన్న జిల్లా నాయకులు, రొట్టె శ్రీను, చందర్, బొల్లి శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, పోషాలు, లింగన్న, లక్ష్మన్న, మెరుగు జనార్ధన్, బొల్లెన రమేష్, గాదం రవి, బాస రాజేందర్, కొలిపాక మొగిలి,ఈర్ల రాజు,రవి,చిరంజీవి,గణేష్,గుగులోతు రవి, వీరన్న, జూల రాజు, మొగిలి, రాములు దేవేందర్ శివ సాంబయ్య రాజు రమేష్ శ్రీను,బద్రు, పరమేష్, లింగన్న, కిషన్, రమేష్, భాస్కర్, భద్రయ్య, ఐలన్న, రవి, రంజిత్, కుమార్, లచ్చి బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు**

అక్షర విజేత నర్సంపేట/

ఖానాపురం మండలం అశోక్ నగర్ అయోధ్య నగర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తక్కల్లపల్లి రవీందర్ రావు

ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలో ఏం కి చెందిన కాకతీయ రైతు సంఘం అయోధ్యనగర్ గ్రామంలోఅయోధ్య నగర్ రైతు సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం రైతులు మిల్లర్లు వివిధ పార్టీల చెందిన ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు సమక్షంలో ప్రారంభించారు ఈ సందర్భంగా తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ... రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాల్సిన అవసరం ఉందని,అందుకే తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు క్వింటాకు 2320 రూపాయల గిట్టుబాటు ధరను చెల్లిస్తోందని,దానితో పాటు ఒక క్వింటాకు 500 రూపాయల బోనస్ ను ఇస్తోందని అన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని స్థానిక సంఘాల ద్వారా ఏర్పాటు చేయబడిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని, అలాగే ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను పొందాలని కోరారు. తెలంగాణలో రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని,అందుకే రాష్ట్రం లోని రైతులందరికీ 2లక్షల లోపు ఉన్న ఋణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతులందరూ అర్ధం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం, తాలు, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అశోకనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ ఏ ఏం సి డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్ రావు ఇరుకు ప్రభాకర్ రావు ఉపాధ్యక్షులు ముసుకు మోహన్ రెడ్డి యూత్ అధ్యక్షులు కూస మునీందర్ బీసీ సెల్ అధ్యక్షులు కాదురు సారయ్య %ంఎ% సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్ ఇరుప లక్ష్మణ్ కర్ల రాజేందర్ ఈసం నరసయ్య బొంపెల్లి అనిల్ రావు పెండ్లి రాజు బానోతు మల్లేష్ బుర్ర మురళి గట్టి రవి బుడిగె కొమరయ్య బుడిగ రాజు వాడపల్లి రాజు ఆలకుంట రాజు కొత్త మల్లయ వాసం పైడి కోయగురు లక్ష్మారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారులి.



# బిఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు పెద్ది

అక్షర విజేత నర్సంపేట/

నవంబర్ 29 వరంగల్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించుటకు ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సన్నాహక సమావేశాన్ని హనుమకొండ లోని నాని గార్డెన్స్ నందు ఏర్పాటు చేయడం జరిగింది.వరంగల్ జిల్లా దీక్ష దివాస్ ఇంచార్జ్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి, నన్నపనేని నరేందర్ పాల్గొన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కెసిఆర్ చేపట్టిన దీక్ష రాష్ట్ర సాధనకు మలుపు తిప్పిన రోజు నవంబర్ 29 తేదీని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేసీఆర్ దీక్ష దివాస్ గా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉన్నది.హన్మకొండలోని నాని గార్డెన్స్ లో నవంబర్ 29న దీక్షా దివాస్ కార్యక్రమం ఉదయం 10 గంటలకు ర్వహించబడుతుంది కావున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం నుండి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, పి ఎస్ సి ఎస్ చైర్మన్ లు ,జడ్పీటీసీలు ఎంపీపీలు,క్లస్టర్ బాధ్యులు నియోజక వర్గ యూత్ నాయకులు,విద్యార్థి నాయకులు పాల్గొన్నారు



# ప్రజానాట్యమండలి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి....

**-సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

డిసెంబర్ 2 3 4 తేదీలలో జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మభిక్షం భవన్లో జరిగే ప్రజానాట్యమండలి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మభిక్ష%శ్% భవన్లో పట్టణ కార్యవర్గ సమావేశానికి హాజరై మాట్లాడుతూ కళ కళ కోసం కాదని కలకాసుల కోసం కాదని కల ప్రజల కోసమని చాటి చెప్పి భారతదేశంలోనూ తెలంగాణలోనూ జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలను వెన్నుదన్నుగా నిలిచింది తెలంగాణ ప్రజానాట్యమండలి అని అన్నారు. దేశంలోనూ మెజారిటీ ప్రజల వ్యవసాయ ఆధారంగా జీవిస్తున్నారని అలాంటి వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం మూడు నెలల చట్టాలు తెచ్చి వ్యవసాయని కార్పొరేటీకరణ చేసేందుకు ప్రయత్నించగా వామపక్ష రైతులు సంఘాలు ప్రజా కళాకారులు బలమైన ఉద్యమం నడిపి ఎన్డీఏ కూటమి పుట్టలను తిప్పికొట్టగా జాతికి దేశ ప్రధాని క్షమాపణ చెప్పి కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను సంహరించుకునేలా చేయడంలో ప్రజా కళాకారుల పాత్ర ఎంతో ఉత్తమమైనదని కొనియాడారు.




# ఘనంగా చిగురుమామిడి లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

అక్షర విజేత:చిగురుమామిడి:



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేకల అందే పరుశరాములు ఆధ్వర్యం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం తాను ప్రాణ త్యాగానికి కూడా సిద్ధమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అన్నారనీ.భారత రాజ్యాంగం బుక్ ని చూపిస్తే దేశ ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ పైన తన చేతిలో రెడ్ బుక్ ఉండటాన్ని అర్బన్ నక్సలిజం అంటూ బీజేపీ నేతలు చేస్తోన్న వ్యాఖ్యలపై ఆయన ధ్వజమెత్తారు.రాజ్యాంగం భారతదేశ ఆత్మ అనే విషయాన్ని మోదీ గ్రహించాలని సూచించారు.భారతదేశ ప్రజలు ,భారతదేశాన్ని ఒక సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య దేశంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దేశ పౌరులందరికీ భద్రత కల్పించడానికి న్యాయం, సామాజిక,ఆర్థిక రాజకీయ ఆలోచన,వ్యక్తీకరణ, నమ్మకం,విశ్వాసం, ఆరాధన యొక్క స్వేచ్ఛ హోదాను రాజ్యాంగంలో పొందుపరిచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందే పరుశురాము,మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి,మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న, పూదరి వేణుగోపాల్, బొయిని వంశీకృష్ణ,జిల్లెల్ల రమేష్ శ్రీమూర్తి రమేష్,వంగ కనకయ్య,సుద్దాల ప్రవీణ్ , మిట్టపల్లి ఆదర్శ్, గాజపక సునీల్, కాంగ్రెస్ నాయకులు, మహిళలు,యువకులు పాల్గొన్నారు.

# మొ ట్లపల్లి లో ఎన్సిసి డే సంబరాలు,

**-ర్యాలీ నిర్వహించిన విద్యార్థిని విద్యార్థులు.**




అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొట్లపల్లిలో సోమవారం రోజు పదవ తెలంగాణ బెటాలియన్ ఎన్సిసి వరంగల్ కమాండింగ్ అధికారి ఎస్ సెంథిల్ రామదురై ఆదేశానుసారం ఎన్సిసి దినోత్సవ సంబరాలలో భాగంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు ఎన్సిసి చీఫ్ ఆఫీసర్, ప్రధానోపాధ్యాయులు లింగాల కుమారస్వామి ఆధ్వర్యంలో ఎన్సిసి క్యాడేట్లు మరియు విద్యార్థిని విద్యార్థులు ప్లే కార్డులు జాతీయ జెండాలు చేతబూని నినాదాలు చేస్తూ మొట్లపల్లి గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. అనంతరం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు గ్లోరి రాణి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతలు స్వాతంత్రోద్యమ నాయకులు నిర్దేశించిన ఆదర్శాలను పాటిస్తూ దేశ సర్వతోముఖాభివృద్ధికి ఎన్సిసి క్యాడేట్స్ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నరసింహస్వామి, సంపత్ కుమార్,వీరయ్య, ఉమారాణి, కే రవీందర్, గ్లోరి రాణి, ఎన్ రవీందర్, శోభా రాణి, శకుంతల, సందీప్,కవిత ,రవి ప్రసాద్ మరియు ఎన్సిసి క్యాడేట్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలతో భారత రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉంది: పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు.

అక్షర విజేత బోనకల్:



భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ప్రజలందరి కర్తవ్యం కావాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. మంగళవారం బోనకల్ లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పల్లా కొండలరావు పూలదండ వేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు నోముల పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో పల్లా కొండలరావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారత రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. దీని వెనుక అంబేద్కర్ కృషి మరువలేనిదన్నారు. సర్వసత్తాక,సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా పౌరులందరికీ సాంఘిక,రాజకీయ, ఆర్థిక సమానత్వం కోసం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 75ఏండ్లయినా భారత రాజ్యాంగం తన విశిష్టత కోల్పోలేదని, చాలా దేశాల్లో ఆయా రాజ్యాంగాలు విఫలమయిన విషయాన్ని గుర్తు చేశారు. రాజ్యాంగ విలువలను ధ్వంసం చేయడానికి పలు రకాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు, పౌర సంఘాలు, రాజకీయ పార్టీలు సమిష్టిగా ఎదిరించాలన్నారు. 75 ఏండ్లవుతున్నా నేటికీ ప్రజలతో పాటు పాలకుల్లో కూడా రాజ్యాంగం పట్ల సంపూర్ణ, సరైన అవగాహన లేకపోవడం బాధాకరం అన్నారు. రాజ్యాంగ పీఠికలో లౌకిక, సామ్యవాద పదాలు తొలగించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం ముదావహం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, మద్రి తిరుపతిరావు, జొన్నలగడ్డ సునీత, నల్లమోతు వాణి, గుగులోతు నరేష్ వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# లరాజ్యాంగ దినోత్సవ వేడుకలు



అక్షర విజేత నారాయణ పేట/జిల్లా ఉట్కూర్

రాజ్యాంగ దినోత్సవం.పూర్స్కరించుకొని ఉట్కూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు బీ. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తహసీల్దార్ శ్రీ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.డాక్టర్ బాబా సాహెబ్ నేతృత్వంలో రూపొందించుకున్న భారత రాజ్యాంగం ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అనడంలో.సందేహంలేదన్నరు..

# జూనియర్ కళాశాల లెక్చరర్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన జంగం శ్రీదేవి

అక్షర విజేత వీపనగండ్ల:



వీపనగండ్ల మండల కేంద్రంలో సీసీగా పనిచేస్తున్న జంగం వీరయ్య సోదరి జంగం శ్రీదేవి ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ ఫలితాలలో జూనియర్ కళాశాల అధ్యాపకురాలిగా ఆర్థిక శాస్త్ర విభాగంలో ఎంపికయ్యారు.ఇంట్లో ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోయినా పట్టుదలతో ఏకాగ్రతతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల గ్రామ ప్రజలు సంతోష వ్యక్తం చేశారు. ఇంతకు ముందు కేజీబీవీ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ప్రణాళిక ప్రకారం చదివి గ్రూప్ పరీక్షలో జూనియర్ కళాశాల అధ్యాపకురాలుగా ఉద్యోగం సాధించిన పట్ల చాలా సంతోషంగా ఉందని నాకు సహకరించిన బంధువులకు,పాఠశాల సిబ్బందికి ధన్యవాదాలు అని తెలిపారు.

# భారత రాజ్యంగ దినోత్సవ వేడుకలు



అక్షర వేత నారాయణపేట/ధన్వాడ

ప్రభూత్వ జూనియర్ కళాశాల'లో ప్రిన్సిపాల్ అబ్దుల్ ముషావ్ అద్వర్యంలో 'భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సమావేశంలో విద్యార్థులు, అధ్యాపకులు,కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత రాజ్యంగం విశిష్టతను, శానత్యాన్ని గూర్చి తెలియజేస్తు, విద్యార్థులు భారతాదేశ "వీరులుగా ఎదగాలని, దేశభక్తి భావనలను కల్గి ఉండాలని సూచించారు.

# స్వామి వారి పరిపూర్ణమైన ఆశీస్సులు ఉంటేనే పదునెనిమిది సంవత్సరాల పాటు దీక్ష చేయగలరు...

## - ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి.

అక్షర విజేత, శంకర్ పల్లి



శ్రీ అయ్యప్ప స్వామి వారి దీక్షలో18 అనే స్థానానికి అత్యంత పవిత్రత విశిష్టత ఉన్నాయని శ్రీస్వామి వారి దీక్షలో కన్య స్వామిగా మొదలైన స్వాములు 18 సంవత్సరాల పాటు దీక్షను సాగించి పరిపూర్ణమైన స్వాములుగా మారి గురు స్వాములు అవుతారని పదునెనిమిది సంవత్సరాల పాటు శ్రీ స్వామి వారి దీక్ష చేసి దివ్య పదునెట్టాంబడి పూజలు జరిపించడం అంటే శ్రీ స్వామివారి పరిపూర్ణమైన కృపకు పాత్రులు కావడమేనని అన్నారు. మంగళవారం రోజున మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన శ్రీశైలం స్వామి 18వ పడిపూజ సందర్భంగా శ్రీనివాస్ స్వామి ఏర్పాటు చేసిన మహా పడిపూజ కార్యక్రమంలో గురుస్వామి మాట్లాడుతూ ఇంతటి పవిత్రమైన దీక్షలో ఒక్కొక్క మెట్టు ఎక్కుకుంటూ మనలో ఉన్న కామ క్రోధ, లోభ, మోహ, మద మాత్సర్యాలను ఒక్కొక్కటిగా విడిచిపెట్టిన నాడే పదునెనిమిది వ సంవత్సరం దీక్షకు పరిపూర్ణత లభిస్తుందని ఆ విధంగా మారడానికి ప్రతి గురు స్వామి స్వాములు ప్రయత్నం చేయాలని ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి తెలియజేశారు. కేతిరెడ్డిపల్లి గ్రామంలో ఈరోజు ఉదయాన్నే ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాన్ని ఉమాశంకర్ రెడ్డి గురు స్వామి ముందుగా శ్రీ మహాగణాధిపతి, సుబ్రహ్మణ్యస్వామి, శ్రీ పరమేశ్వర, శ్రీ మహాలక్ష్మి సహిత, శ్రీ అయ్యప్ప స్వామి వారి అంగ పూజ అష్టోత్తరాలు శ్రీ స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు సుగంధ ద్రవ్యాలు కలిపిన అష్టాదశ కలశాలతో చేసిన అభిషేకము తో పూజా ప్రాంగణం మొత్తం భక్తి తన్మయత్వంలో మునిగిపోయారు. కలశాలతో స్వామివారికి సుగంధ పరిమళ జలాభిషేకం చేస్తూనే పదినిమిదవ పూజా కార్యక్రమం చేసుకుంటున్నా శ్రీశైలం స్వామికి సుగంధ జలాలతో సంప్రోక్షణ చేశారు. శ్రీ స్వామివారి పల్లకి ఉత్సవం కన్నుల పండుగ సాగింది కేతిరెడ్డిపల్లి గ్రామంతో నాకు 15 సంవత్సరాల అనుబంధం ఉంది అని ఈ గ్రామంలో మాల ధరించిన స్వాములందరితో నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉన్నదని మరి ఈరోజు ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీనివాస్ స్వామి పదినిమిదవ పూజ ను జరుపుకుంటున్న శ్రీశైలం స్వామి ఇద్దరూ కూడా గత మూడు సంవత్సరాలుగా నాతో మన గురు స్వామి మహా పాదయాత్రలో నా అడుగులో అడుగు వేస్తూ ముందుకు సాగుతున్నారని ఈ సంవత్సరం కూడా మా మహా పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకుని వచ్చామని ఇంతటి అనుబంధం ఉన్న ఈ గ్రామంలో మొదటి పదునెట్టాంబడి పడిపూజ కార్యక్రమం చేసుకుంటున్నా శ్రీశైలం స్వామి జన్మ ధన్యమైందని సన్నిధానం స్వాములందరూ ఎంతో ఆనంద ఉత్సవాలతో నిర్వహిస్తున్న ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనడానికి వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన గురు స్వాములు, స్వాములు అందరికీ శ్రీశైలం స్వామి తరపున శ్రీను స్వామి తరపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఈ పూజా కార్యక్రమానికి సహకరించిన కేతిరెడ్డిపల్లి సన్నిధానం గురుస్వాములు, స్వాములు ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీనివాస్ స్వామి కుటుంబ సభ్యులకు ఈ పూజా లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వివిధ గ్రామాల నుండి విచ్చేసిన స్వాములందరి పైన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని పూజా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు యువకులు ప్రతి ఒక్కరి పైన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని స్వామివారి సేవలో ఈ గ్రామం ముందు ముందు మరింత భక్తితో శక్తితో ముందుకు సాగాలని ఆ విధంగా చేసే భాగ్యాన్ని శ్రీ అయ్యప్ప స్వామి వారు వీరికి ప్రసాదించాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ గ్రామాలకు చెందిన గురుస్వాములకు, స్వాములకు అందరికీ పేరుపేరునా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని ఉమా శంకర్ రెడ్డి గురు స్వామి తెలియజేశారు.

# అయ్యప్పలకు మహా అన్నదానం అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది





## -డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్.చిలకల వెంకట నరసయ్య యాదవ్.సింహాద్రి యాదవ్

అక్షర విజేత ఖమ్మం:

డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఇంటి వద్ద అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని కుల మతాలకతీతంగా అందరూ భగవంతుని ఆశీస్సులు పొందాలని. ప్రతి మనిషి జీవితంలో ఒక్కసారైనా అన్నదానం నిర్వహించాలని ఆయన కోరారు. అనంతరం మండల పరిధిలోని స్వాములకు అన్నదానంచేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు జక్కంపూడి ఉపేంద్ర స్వామి. మెంద్రు పుల్లయ్య స్వామి. ధనియాకుల హనుమంతరావుస్వామి. తొండల ముత్తయ్యస్వామి.బొమ్మగాని నాగేంద్రబాబు స్వామి.మేకల మహేష్ బాబు స్వామి. బి నాగరాజు స్వామి. శేఖర్ స్వామి.తిరుమలరావు స్వామి. ఎల్లయ్య స్వామి. అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్. యువజన సంఘం నాయకులు చిత్తూరు సింహాద్రి యాదవ్.సత్తి వెంకన్న యాదవ్.బండారు ప్రభాకర్ యాదవ్. జిల్లా నాయకులు తోటకూర శివయ్య. గ్రామ పెద్దలు అంబడిపూడి వెంకటేశ్వర్లు. బానోతు నరసింహ నాయక్. ధరావతులాలు. శీలం పుల్లయ్య. జక్కంపూడి వెంకటేశ్వర్లు.మేకపోతుల మహేష్ గౌడ్.ఎస్.కె ఫతేమహ్మద్. అంబటిపూడి సత్యనారాయణ. చల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలు పోతున్న ప్రభుత్వానికి పట్టింపు లేదు

## -పట్టుమని పదిరోజులు కూడా కాలేదు మళ్ళీ అదే పాఠశాలలో - మొద్దునిద్రలో ఉన్న ప్రభుత్వం

అక్షర విజేత.నారాయణపేట/ మక్తల్



మాగనూరు మండలం ప్రభుత్వ పాఠశాలలో

వంద మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగి, పది రోజులు కూడా గడవలేదు. మళ్ళీ మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ 30 మంది విద్యార్థులు వాంతులు,కడుపు నొప్పితో మహబూబ్ నగర్ జిల్లా దవాఖానలో చేరిన దుస్థితి.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదు.తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా కనీస చర్యలకు ఉపక్రమించడం లేదు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయి.మాటలే తప్ప చేతలు లేని నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కావాలి,ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలి.

# -మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

## -పిల్లల ప్రాణాలతో చలగటం ఆడుతున్న ప్రభుత్వం

## విద్యార్థులను పరామర్శించిన బిఆర్ఎస్ నేత రాజుల ఆశ రెడ్డి

అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్



చాలా దురదృష్టకరం. మళ్లీ అదే స్కూలు అదే మాగనూరు మండల కేంద్రం. మళ్లీ వికటించినా ఆహారం. అనారోగ్యం పాలైన విద్యార్థులు.మొన్న జరిగిన సంఘటన తర్వాత అది మరువక ముందే జిల్లా మండలాధికారులు ప్రతిరోజు మధ్యాహ్న భోజన సమయంలో వారి పర్యవేక్షణలోనే మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నారు. అయినా ఇవాళ మధ్యాహ్నం మళ్లీ విద్యార్థులు భోజనం తర్వాత అస్వస్థులైనారు. సుమారు 40 మంది విద్యార్థుల దాకా మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. కారణాలు ఎంత వెతికినా ఎవరికి అంతుపట్టడం లేదు. ఉపాధ్యాయులు విద్యార్థులు అధికారులు బాధ్యత కలిగిన పర్యవేక్షణాధికారులు ఎంతమంది ఉన్నా పరిస్థితి ప్రత్యేక చొరవ తీసుకొని ఇది మళ్ళీ మళ్ళీ కావడానికి కారణాలు ఏమిటి.కనుక్కోవాలి. ప్రత్యేక నిఘా పెట్టి పేద విద్యార్థులను ఈ ఇబ్బంది నుంచి తొలగించాలి. లేకపోతే మొత్తం వ్యవస్థకే సిగ్గుచేటుగా నిలుస్తుంది, ప్రభుత్వ ఆసుపత్రిలో అ స్వస్థతకు గురి అయిన విద్యార్థులను పరామర్శించిన మక్తల్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి నేత రాజుల ఆశ రెడ్డి పరామర్శించారు.

# మక్తల్ లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

## -అంబేద్కర్ యువజన సంఘం మక్తల్

అక్షర విజేత.నారాయణపేట/ మక్తల్

అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ చౌరస్తా దగ్గర 72వ రాజ్యంగ దినోత్సవ కార్యక్రమాన్ని రాజ్యాంగ పీఠిక ప్రతులను చేతబట్టి ప్రదర్శించి ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ ప్రజలందరికీ న్యాయం,సమానత్వం, సౌభ్రాతృత్వం అందాలని ,సామాజికంగా ఆర్థికంగా సమానంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతో తన అనారోగ్య పరిస్థితిని లెక్క చేయకుండా అహొరాత్రులు శ్రమించి రాజ్యాంగాన్ని డ్రాఫ్ట్ చేశారని అంతే కాకుండా దేశ ప్రజలందికీ సమాన అవకాశాలు ఉండాలని కోరారు అని చెప్పడం జరిగింది. సహాయ కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ దేశంలోని మతోన్మాదులు భారత రాజ్యాంగ రచనలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కష్టాన్ని హేళన చేసే విధంగా భారత రాజ్యాంగం డాక్టర్ అంబేద్కర్ మాత్రమే రాయలేదు రాజ్యాంగ సభలోని 299 మంది రాశారని అబద్ధాలు పలుకుతున్నారని మండిపడ్డారు. కార్మికులకు ఎన్ని గంటలు పని గురించి అయితేనేమీ, గర్భిణీ స్త్రీలకు ప్రసూతి సెలవుల గురించి అయితేనేమి దేశంలోనే మైనార్టీ వర్గాల రక్షణ కొరకు రాజ్యాంగంలో ఆర్టికల్స్ ని పొందుపరిచిన మహనీయుడు అందరివాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అందుకే భారత రాజ్యంగం ప్రపంచ రాజ్యాంగాలన్నింటిలో మహొన్నతమైనదిగా కీర్తింపబడుతుందని కొనియాడడం జరిగింది. బేడ బుడగ జంగాల ప్రధాన కార్యదర్శి కళ్యాణం రాజు మాట్లాడుతూ అంటరాని వర్గాలుగా, సంచార జాతులుగా, గిరిజన తెగలుగా, బతుకుతున్న ప్రజానీకానికి స్వేచ్ఛగా సమానత్వంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగడానికి అనుకూలంగా రాజ్యాంగాన్ని మలిచిన గొప్ప మానవత శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అలాంటి మహనీయుడు రాజ్యాంగ విలువలకు లోబడి ప్రభుత్వాలు పనిచేయడంలో విఫలమవుతుండటం చాలా బాధాకరమైనీ ఆవేదన వ్యక్తం చేస్తూ భారత రాజ్యాంగం సంపూర్ణంగా అమలయ్యేంతవరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు కలిసి పోరాడాలని రాజ్యాంగాన్ని సంరక్షించుకోవాలని మాట్లాడ్డం జరిగింది.కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దింటి మల్లేష్ మాట్లాడుతూ నేడు దళిత బహుజన బిడ్డలు అగ్రకులాలకు దీటుగా రాజ్యాధికారం చేపట్టే దిశగా వెళ్తున్నారంటే అది రాజ్యాంగం ఇచ్చిన చలవే అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి అని కొనియాడడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం క్రీయశిలక సభ్యులు శ్రీహరి జ్యోతి మాట్లాడుతూ కుల,మతాల ప్రాంతాలకతీతంగా ప్రభుత్వాలు ప్రజలను పాలించాలని రాజ్యాంగం చెప్పినప్పటికి



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒక పక్క రాజ్యాంగాన్ని ఎంతగానో గౌరవమిస్తున్నామని మాట్లాడుతూనే కులాల,మతాల,ప్రాంతాల కేంద్రీకృతంగా ఘర్షణలను సృష్టిస్తున్నదని ఆరోపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులు వెంకటేష్ బండారి,జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న,బెడ్ బుడగ జంగాల ప్రధాన కార్యదర్శి కళ్యాణం రాజు,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు నారాయణ, కెఎం పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న,పుడమి ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దింటి మల్లేష్,అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ సహాయ కార్యదర్శి,రవికుమార్,కోశాధికారి త్రిమూర్తి, కార్యవర్గ సభ్యులు,కర్రేమ్,ఆంజనేయులు,క్రియాశీలక సభ్యులు తేజవర్ధన్,అనిల్ కుమార్,తరుణ్,అక్షయ్,ఆనంద్,రాజేష్,మహేష్,కృష్ణ, క్రాంతి కుమార్,అజయ్ తదితులు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు






## -డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించరు

అక్షర విజేత నారాయణపేట/

భారత రాజ్యాంగ పీఠికను పోలీస్ అధికారులు సిబ్బంది అందరు చదవడం జరిగింది.ఈ సందర్భంగా డిఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ... 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని అధికారంకంగా ఆమోదించినందున ఈ రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది అప్పటినుంచి మనం గణతంత్ర దేశంగా మారం అని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా పిలుస్తామని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం అని ఇది ప్రజలకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభాత్రత్వం, వంటి హక్కులను అందిస్తుంది అని తెలిపారు. ఈరోజు మన హక్కులు బాధ్యతలు గుర్తు చేసుకోవాలని భారత రాజ్యాంగం ఇచ్చిన విలువలను కాపాడుకోవాలని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, ఎస్ బి సిఐ రామ్ లాల్, ఎస్ఐ లు శివశంకర్, నరేష్, వసంత, సునిత, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం(సంవిదాన్ దివాస్





అక్షర విజేత ఖమ్మం:

ఖమ్మం నగరంలోని సాహితీ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో తెలంగాణా గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ నిర్వహణలో రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివాస్) ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా శ్రీ రక్షా ఫౌండేషన్ చైర్మన్ శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డా. గోంగూర వెంకటేశ్వర్లు(జి.వి) మరియు సీనియర్ అడ్వకేట్ బిచ్చాల తిరుమల రావు పాల్గొని ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా డా.గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అతి పెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం అని, చట్టం ముందు అందరూ సమానులే అని తెలియ చేశారు. రాజ్యాంగంలో పొందుపరిచిన పలు అంశలగురించి విద్యార్థులతో చర్చించారు. ఆత్మ స్థైర్యంతో సమస్యలను ఎదుర్కోవాలని విజయాలు సాధించాలని అన్నారు. విద్యార్థి దశనుండే మంచి నడవడిక క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని తల్లితండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.సీనియర్ అడ్వకేట్ బిచ్చాల తిరుమల రావు మాట్లాడుతూ విద్యార్థులు చట్టాల గురించి రాజ్యాంగంలోని ఆర్టికల్స్ గురించి తెలుసుకోవాలని చదువు వల్లనే సమాజంలో గౌరవం పెరుగుతుందని ఉన్నత స్థాయిలోకి రావడానికి ఎన్నో అవకాశాలు మన దేశంలోనే ఉన్నాయని, క్రమశిక్షణ, అంకిత భావం తో కష్టపడితే లక్ష్యాలు చేరుకోవచ్చని అన్నారు. విద్యార్దులు చెడు మార్గాలలో పయనిస్తే కఠిన శిక్షలు ఎదుర్కోవలసి ఉంటుందని యువత దేశానికి వెన్నెముక అని, లక్ష్య సాధనలో కష్టాలను సైతం అధిగమించాలి అన్నారు . కళాశాల అకడమిక్ డైరెక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పాటు అయినా రాజ్యాంగం వలన భారత దేశం ప్రగతి పథంలో దూసుకుపోతోందని రాజ్యాంగం రాసేటపుడే భవిష్యత్తు తరాలకు అన్ని వర్గాల వారికి సమన్యాయం అందేలా ముందు చూపుతో రాజ్యాంగ నిర్మాణం చేపట్టారు అన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సూచనలు చేశారని అంత గొప్ప మహనీయుడిని ఈ సందర్భంగా నివాళులు అర్పించడం మనందరి బాధ్యత అని తెలియచేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో పాల్గొని గెలుపొందిన ముగ్గురికి బహుమతి ప్రదానం చేశారు. అనంతరం పాదయాత్రలో విద్యార్దులు, అధ్యాపకులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో అడ్వకేట్ మేకల సుగుణారావు, సాహితీ జూనియర్ కళాశాల చైర్మన్ కె.నాగేశ్వర్ రావు, కరెస్పాండెంట్ శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ వెంకన్న, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ చైర్మన్ కోడిరెక్క ఉమా శంకర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్దులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు సన్మానం

అక్షర విజేత నారాయణపేట/ ధన్వాడ



ఉపాధి హామీ పథకంలో 2024 సంవత్సరంలో నెలకు 24 నుండి 25 రోజులు పని చేసిన భగవంతుడి హనుమంతులకు గ్రామ పంచాయతీ సెక్రెటరీ సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆంజనేయులు లంకల శివ సందా బసంత్ పాల్గొన్నారు

# అనాద పిల్లలకు బట్టలు, నోట్ బుక్స్, పళ్ళు, పంపిణీ



అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

మక్తల్ పట్టణం లోనీ అక్షయ రెడ్డి టెక్నో ప్లే స్కూల్ నందు తెలుగు పరుశు రామ్ తండ్రి వినయ్ కుమార్ కాలంకేరి గ్రామం వారి పుట్టినరోజు సందర్భంగా అదే స్కూల్ నందు చదువుతున్న నిడుగుర్తి గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని పిల్లలకోసం బట్టలు, నోటుబుక్స్, పళ్ళు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో అక్షయ రెడ్డి పాఠశాల డైరెక్టర్ అక్షయ రెడ్డి, ప్రిన్సిపల్ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు ప్రారంభించిన డిసిసి అధికార ప్రతినిధి : రవీందర్ రావు



అక్షర విజేత నర్సంపేట/

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నేడు ఖానాపూర్ మండలంలోని అశోకనగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను ప్రారంభించిన నర్సంపేట నియోజకవర్గ డిసిసి అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎం జి ఎన్ ఈ ఆర్ ఎస్ కింద ఒక కోటి 10 లక్షల రూపాయలు ఐదు పనులను ప్రారంభించుకోవడం శుభపరిణామం అన్నారు ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎల్ది శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండల వర్క్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, అయోధ్య నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గుండ్ల యాకయ్య సొసైటీ డైరెక్టర్ జాడి అచ్చుత్,మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్ రావు బొంపల్లి అనిల్ రావు,జాడి వెంకటేష్, కాదురు సారయ్య వేంపల్లి సాయి, బానోత్ మల్లేష్, పెండ్లి రాజు, మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయండి..



## -జాతీయ తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పరుస వెంకటేష్ పిలుపు..

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్లో గల తెలంగాణ మాల మహానాడు కార్యాలయం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, పరుస వెంకటేష్ మరియు కార్యదర్శి తౌటి తిరుపతి మాట్లాడుతూ డిసెంబర్ 1న సికింద్రాబాద్ లోని పెరడ్ గ్రౌండ్లో నిర్వహించే మాలల సింహ గర్జన సభకు కొమరం ఆసిఫాబాద్ జిల్లాలో నుండి మాల సోదరులందరూ ప్రతి ఒక్క మండలం నుండి ప్రతి ఒక్క గ్రామం నుండి మాల సోదర సోదరీమణులు అందరు అధిక సంఖ్యలో తరలి రావాలని ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు రెడ్డి గోపి, వర్కింగ్ ప్రెడెంట్ మొగిలి వెంకటేష్, ఉపాధ్యక్షులు, ఎడ్ల శ్రీనివాస్, కోశాధికారి జూపాక చందు, సంయుక్త కార్యదర్శి కడారి శ్రీనివాస్, మరియు జై భీమ్ సైనిక్ దళ్ సభ్యులు,పాల్గొన్నారు.

# నూతన గ్రామ సచివాలయ నిర్మాణమునకు శంకుస్థాపన



### -ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి

**అక్షర విజేత నారాయణపేట/ధన్వాడ**

మండల కేంద్రంలోనీ కిష్టాపూరు గ్రామం లో నూతన సచివాలయ నిర్మాణమునకు 20 లక్షల నిధులతో ప్రభుత్వ స్థలం సర్వే.నంబర్ 142 లో శంఖుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సచివాలయ నిర్మాణము నాణ్యత తో నిర్మించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ గ్రామ ప్రజలందరు అభివృద్ధి విషయంలో ఏకతాటి పై ఉంటూ గ్రామాభివృద్ధికి సహకరించాలని, తెలియచేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని గ్రామాభివృద్ధి పథకాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే తెలియచేశారు.గ్రామములో నూతన గ్రామ సచివాలయము మంజూరి చేసి భూమిపూజ చేయడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్.సదాశివ రెడ్డి సింగిల్విండో అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.నరహరి పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు డి ఆర్ డి ఏ అధికారి మొగిలయ్య పంచాయత్ రాజ్ శాఖ అధికారులు ఏఈ ప్రవీణ్ కుమార్ డిఇ , గ్రామ సచివాలయ కార్యదర్శి రాఘవేందర్ పాల్గొన్నారు.

## ఎవరు బాధ్యులు? వ్యవసాయ శాఖా బ్యాంక్ వారా

### -ఆన్లైన్లో రైతుల డేటా నమోదు కాక ఇబ్బందులు

### -ముత్తారం గ్రామ రైతులు



**అక్షర విజేత ముదిగొండ :**

ముదిగొండ మండలంముత్తార%శీ% క్ల స్టర్ రైతు వేదిక క్రింద ఉన్న గ్రామాలు ముత్తారం, కోదండరాంపురం,కృష్ణాపురం, వల్లా పురం,అమ్మపేట గ్రామాలుగా ఉన్నాయి దీనికి సంబంధించిన ఏఈఓ వ్యవసాయ శాఖ పంటలు వేసిన రైతులు ఏ ఈ ఓ పంటలు ఆన్లైన్ నమోదు చేయకపోవడం వలన పంటను ప్రభుత్వానికి అమ్ముకొనుటకు గాను పేర్లు నమోదు కాక చాలామంది రైతులు ఇబ్బంది పడుతున్నారు ఇట్టి ఏఈఓ రైతు వేదికకు రైతులకు అందుబాటులో ఉండడు వీరిపై గతంలో వ్యవసాయక అధికారులకు ఫిర్యాదు చేయటం కూడా జరిగినది పంట రైతు రుణమాఫీ కానీ రైతులకు కూడా ఆ రైతుల యొక్క డేటా నమోదు కాలేదు బ్యాంకుకు వెళితే వ్యవసాయ శాఖను సంప్రదించండి అని ఇక్కడకు వెళితే బ్యాంకుకు వెళ్ళమని ఆ రైతులను అలా ఇబ్బందులు పెట్టినారు మొన్న తుఫాన్ కి పంట నష్టపోయిన టువంటి రైతులకు నిజమైన నష్టపోయిన రైతులు కవులు రైతులకు నష్టపరిహారం ఇప్పటివరకు రాలేదు దీనిపై జేడీ ఆఫీస్ కి వెళ్ళగా మండలంలో ఏవో ని సంప్రదించండి అని చెబుతున్నారు ఏవో ని అడగగా నేను కొత్తగా వచ్చిన నాకేమీ తెలియదు అని చెబుతున్నారు ఏ రైతులకి ఏమి నష్టపోయినది ఎంత నష్టపరిహారం ఇచ్చినారు మిగతా కొంతమంది రైతులకు ఎందుకు నష్టపరిహారం రాలేదు అంటే అధికారుల దగ్గర సమాచారం లేదు కాబట్టి దీనిపై సంప్రదించి రైతులకు న్యాయం చేసే విధముగా అధికారులు కానీ రాజకీయ నాయకులు గానీ మీడియా మిత్రులు కానీయండి ఆర్టిఏ సమాచార హక్కు చట్టం రామారావు కానీ రైతులకు న్యాయం చేసే విధముగా సహకరించగలరని మనవి దీనిపై త్వరలోనే కలెక్టర్ ని కూడా రైతులు కలవనున్నారు రైతు సంఘాలకు కూడా తెలియపరుస్తున్నాము రైతులకు న్యాయం జరగాలని మా యొక్క విన్నపం.

## సుబ్లేడ్ సి ఎస్ ఐ చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**అక్షర విజేత తిరుమలాయపాలెం**

తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడ్ సి ఎస్ ఐ చర్చి సంఘంలో కోలాటం, క్రిస్మస్ పాటల నృత్యాలతో కన్నుల పండుగల సెమీ క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. డిసెంబర్ 25 క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నెల రోజుల ముందుగానే నవంబర్ 25 సెమీ క్రిస్మస్ జరుపుకొని నెల రోజుల ముందు నుండి క్రైస్తవుల ప్రధానమైన పండుగ క్రిస్మస్ ను భక్తిశ్రద్ధలతో నెల రోజులు ఘనంగా నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. సెమీ క్రిస్మస్ సందర్భంగా ఆస్టేట్ చైర్మన్ రాజేష్ మాట్లాడుతు ఆది నుండి ఉన్న దేవుడు, భూమ్యాకాశములను సృజించిన దేవుడే ప్రజలను వారి పాపాల నుండి విముక్తులను చేసి ప్రజలకు రక్షణ కల్పించుటకు నరవతారిగా భూమిపై జన్మించిన సందర్భమే క్రిస్మస్ పండుగ అని, భక్తిశ్రద్ధలతో ఏసుక్రీస్తు నాధుని స్మరించి, కీర్తించి లోక రక్షకుని ఆశీర్వాదాలు పొందుకోవాలని క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని సంఘానికి మంచి వాక్యని అందిచారు. ఈ కార్యక్రమంలో పాస్టేట్ సెక్రటరీ గండమల్ల సుందర్ రావు సలవాది పద్మ గండమల్ల ప్రిసికిల్ల సి.ఎస్.ఐ సంఘ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు

**అక్షర విజేత మరిపెడ:-**

మరిపెడ మండలం గిరిపురం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులనుండి 20 లక్షల రూపాయలు నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ .రామచంద్రనాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ప్రజా పాలన ప్రజల ప్రభుత్వం అని ప్రజలకు గుర్తు చేశారు. పదేళ్లలో చేయని అభివృద్ధి పనులను ఈ ఇంద్రమ్మ ప్రభుత్వంలో చేసి చూపిస్తామని అన్నారు నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. అనంతరం నీలికుర్తి గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నుంచి నూతన అంగన్వాడి సెంటర్లు 12 లక్షల రూపాయల తో రెండు భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ ఐవిల్ మల్లు,మరిపెడ టౌన్ ప్రెసిడెంట్ తాజుద్దీన్, మూడు మండలాల కోఆర్డినేటర్ కాలం రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి అప్సర్, అఫ్జల్, మండల యువ నాయకులు జాటోత్ సురేష్, కుడితి నరసింహారెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, గండి వీరభద్రం, రమేష్ నాయక్, ఎస్సీ టౌన్ ప్రెసిడెంట్ రవికాంత్,గిరిపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వల్లేపు కొండయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు వల్లెపు లింగయ్య,కాంగ్రెస్ గ్రామ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాదావత్ సైదులు



నాయక్, సోమచంద్రయ్య, మాదారపు సైదులు, గ్రామ యూత్ అధ్యక్షులు శ్రీశైలం, పెద్ద బోయిన అజిన్, కృష్ణ, భాష పొంగు మైసయ్య, నీలికుర్తి గ్రామ నాయకులు తొట్టి గౌతం పాక బిక్షం, పాక శరత్, సందీప్ అధికారులు డి ఈ ,ఏఈ , ఎంపీడీవో, ఏవో,గిరిపురం కార్యదర్శి లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు







**-నవంబర్ 26,1949 లో భారత రాజ్యాంగాన్ని ఆమోదించారు.**

**-జనవరి 26(1950) రోజు గణతంత్ర దినోత్సవాన్ని జరపటానికి కారణం**

**-1930 26 రోజున లాహెూర్ కాంగ్రెస్ సమావేశం లో “స్వరాజ్య దినోత్సవం” జరుపుకున్నారు.**

**అక్షర విజేత అదిలాబాద్ టౌన్:**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల లో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా ప్రిన్సిపల్ అనిల్ కామ్డే ఆధ్వర్యంలో జరిపారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు రాజ్యాంగ చిత్రపటాలకు పూలమాలను అర్పించారు.భారత రాజ్యాంగ ప్రవేశిక తెలుగు ఆంగ్లము భాషలలో పఠించారు. అనంతరం ప్రిన్సిపల్ అనిల్ కామ్డే, మరియు పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం లతో రూపొందించబడిన మన భారత రాజ్యాంగం మంగళవారం ఈరోజుకి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. మన దేశంలో అప్పుడు అమల్లో ఉన్న గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ 1935 నీ తొలగిస్తూ కొత్త రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఓ అసెంబ్లీ ఆఫ్ పీపుల్ ను ఏర్పాటు చేశారు. ఆ విధంగా రాజ్యాంగ రచన కోసం అసెంబ్లీ ఏర్పాటు అయింది. దాని మొదటి సమావేశం 9 డిసెంబర్ 1946 నా జరిగింది. డాక్టర్ ఎస్ రాజేంద్ర ప్రసాద్ ని అసెంబ్లీ అధ్యక్షునిగా, అదేవిధంగా హెచ్ సి ముఖర్జీ నీ ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఆ తర్వాత 29 ఆగస్టు 1947 రాజ్యాంగ రచన కోసం డ్రాఫ్టింగ్ కమిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఓ కమిటీని ఏర్పాటు చేశారు. మున్షియన్ గోపాల స్వామి అయ్యనార్, చైతాన్, మిట్టర్, మహమ్మద్ సదుల్లా, కృష్ణ స్వామి అయ్యర్లు ను సభ్యులుగా నియమించారు. అంబేద్కర్ అధ్యక్షుల ఏర్పడిన ఓ కమిటీ ప్రపంచంలోని 60 దేశాల రాజ్యాంగాలను పరిశీలించి ముసాయిదా భారత రాజ్యాంగాన్ని తయారుచేసింది. రాజ్యాంగ అసెంబ్లీ దాన్ని 26 నవంబర్ 1949 ఆమోదించింది. ఈ రాజ్యాంగం రాయడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది. విద్యార్థులు భావిభారత పౌరులుగా వారి హక్కులను విధులను సరైన పద్ధతిలో నిర్వర్తిస్తూ ఉత్తమ పౌరులుగా మంచి క్రమశిక్షణతో చదువుతూనే ఏదైనా సాధ్యమంటూ మంచి ప్రయోజకులు కావాలని రాజ్యాంగ స్ఫూర్తిని దాని యొక్క ప్రాముఖ్యతని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా మన గ్రామానికి మన పాఠశాలకు రాజ్యాంగ లాంటి నిబంధనను మనం కూడా పాటించినట్లయితే భవిష్యత్తులో మంచి ప్రయోజకులు అవుతారు అని పలువురు ఉపాధ్యాయులు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనిల్ కామ్డే , వైస్ ప్రిన్సిపల్ గోవర్ధన్, స్టార్ ఫిఫ్టీ కోఆర్డినేటర్ మారుతి శర్మ, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, యోగేష్ దీక్షిత్ ,విశ్వనాథ్, దేవేందర్ ప్రకాష్ ,రాజు మరియు బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ప్రశ్నించే హక్కును ఇచ్చింది, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

**-రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**అక్షర విజేత, ములుగు ప్రతినిధి:**


భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు చొరవ చూపాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ప్రశ్నించే హక్కును రాజ్యాంగం రూపొందించిందని, రాజ్యాంగం లోని ప్రతి విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మేధస్సు గల వ్యక్తి అని, అనేక కష్ట నష్టాలు పడి భవిష్యత్తు తరాల వారికి ఇబ్బందులు కలగకుండా పలు చట్టాలను రూపొందించిన మహనీయుడని కొనియాడారు. రాజ్యాంగాన్ని రూపొందించిన ఆ మహా నీయుడు పండిత్ జవహర్లాల్, సర్దార్ వల్లభాయ్ పటేల్ తో కలిసి పార్లమెంట్లో ఆమోదింప చేశారని, కొంత మంది వ్యక్తులు రాజ్యాంగ చట్టాలను తుంగలో తొక్కినందుకు ప్రయత్నిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటరానితనం నిర్మూలన, ప్రతి ఒక్కరు విద్య నేర్చుకోవాలనే తపనతో ముందు సాగారని, మహనీయులు రూపొందించిన రాజ్యాంగ చట్టాలు అమలు కాని పక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకే కాకుండా మానవులందరికీ నష్టం జరుగుతుందని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు జన్ను రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మమత సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ లో అరుదైన శస్త్ర చికిత్స

**-తక్కువ ఖర్చుతో ఆధుని క వైద్యం**
**-మమ త వైద్య సంస్థల సెక్రటరీ జయశ్రీ, న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్**





Forwarded
Name : G venkaiah
Age 80yrs
Gender: male
Date of admission: 01/11/24
Ip no: 24110182
Arogyasree code: S10.1.5.5
Date of surgery:15/11/24
POD 10
7:20 AM

అక్షర విజేత ఖమ్మం : మమత ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్సలతో పాటు, తక్కువ ఖర్చుతో అధునీక వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నట్లు మమత వైద్య విద్యా సంస్థల సెక్రటరీ పువ్వాడ జయశ్రీ తెలిపారు. మంగళవారం మమత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ 26 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన మనుత ఆసుపత్రిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఒడిశా రాష్ట్రం నుంచి కూడా ఎంతో మంది రోగులు వైద్యం కోసం మమ త ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. ఎన్నో క్లిష్టతరమైన రోగాలకు కూడా మమత ఆసుపత్రిలో చికిత్సలు అందించినట్లు తెలిపారు. ఇతర ప్రాంతాలలో వైద్య సేవలు పొంది చివరి దశలో మమత ఆసుపత్రిలో చేరిన వారికి కూడా వైద్య సేవలను అందించి వారి జబ్బును నయం చేసి క్షేమంగా ఇంటికి పంపించిన ఘనత మమత ఆసుపత్రిది అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునీక సౌకర్యాలతో అన్ని విభాగాలలో వైద్య సేవలు, శస్త్ర చికిత్సలను తక్కువ ఖర్చుతో అందిస్తున్నట్లు తెలిపాడు. ఆరోగ్యశ్రీలో శస్త్ర చికిత్సలను పేదలకు ఉచితంగా అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మమత ఫౌండర్ చైర్మన్ పువ్వాడ నాగేశ్వరరావు, చైర్మన్ పువ్వాడ అజయ్కుమార్ సారధ్యంలో మనుత ఆసుపత్రికి అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన సేవలను అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మనుతలో అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు..

**న్యూరో విభాగంలో అరుదైన శస్త్ర చికిత్స: డాక్టర్ జగదీష్**

న్యూరో విభాగంలో అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్ తెలిపారు. హైదరాబాద్ వంటి నగరాల్లో ఐదు లక్షలకు పైబడి ఖర్చయ్యే శస్త్ర చికిత్సను ఆరోగ్యశ్రీలో విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ఆయన తెలిపారు. చింతకాని మందు ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన 80 సంవత్సరాల జి, వెంకయ్య అనే వ్యక్తి గత కొద్ది సంవత్సరాలుగా తలనొప్పి, కళ్ళు తిరగడు, నడుస్తూ తుళ్లిపడటం, ఏ పని చేయకపోవడు, అప్పుడప్పుడు వాంతులు అవ్వడు, కందూల బలహీనత, కంటి చూపు తగ్గదు వంటి సమస్యలతో బాధపడుతూ నవంబర్ ఒకటిన మమత ఆసుపత్రికి వచ్చాడని ఆయన తెలిపారు. వెంకయ్యకు ఎంఆర, సిటీ స్కాన్ ఇతర పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అతని బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆ ట్యూమర్ కూడా మెదడు నుంచి వెన్నుపూసకు వచ్చే భాగంలో చిన్న మెదడు మేధోకాలదు మధ్యలో ఆ ట్యూమర్ ఏర్పడిందని డాక్టర్ జగదీష్ తెలిపారు. ఈ నెల 15న అతనికి శస్త్ర చికిత్స నిర్వహించామని ఈ శస్త్రచికిత్స కూడా ఎంతో భష్టతరమైందని తెలిపారు. తల వెనక బాగం కండరాల మధ్య నుంచి ఈ శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. ఒక్కోసారి ప్రాణాలు కూడా పోయే పరిస్థితి వస్తుందని తెలిపారు. అటువంటి శస్త్ర చికిత్సను మమతలో విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం రోగి వెంకయ్య పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని. డిశ్చార్జి చేయనున్నట్లు ఆయన తెలిపారు. న్యూరో విభాగంలో అన్ని రకాల వైద్య సేవలు, శస్త్ర చికిత్సలు మమత ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నట్లు వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మమత ఆసుపత్రి యజమాన్యం సహకారంతో అత్యాధునిక వైద్య సేవలు మమతలో అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. అసుపత్రి సూపరింటెండెంట్నస్వామి మాట్లాడుతూ మమత ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. మారుతున్న అనుగుణంగా అధునీక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సాధారణ శస్త్ర చికిత్సలతో పాటు ల్యాప్రోస్కోపిక్, లేజర్ శస్త్ర చికిత్సలు కూడా మమతలో అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, వైద్య బృందం తదితరులు.

# మక్తల్ వ్యవసాయ మార్కెట్ పాలకమండలి కమిటీని ప్రకటించిన ఎమ్మెల్యే

**-మక్తల్ మార్కెట్ చైర్మన్ గా గవినోల రాధమ్మ**




అక్షర విజేత నారాయణపేట/మక్తల్

మక్తల్ మారె ట్ చైర్మన్ గా గవినోల.రాధమ్మ, వైస్ చైర్మన్ గా గణేష్ కుమార్ తో 12 మంది సభ్యులను నియమించారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సలహా మేరకు మార్కెట్ మినిస్టర్ తుమ్మల నాగేశ్వరరావు లిస్టును ప్రకటించారు. మక్తల్ మార్కెట్ చరిత్రలో మొట్ట మొదటి సారిగా మహిళను మార్కెట్ చైర్మన్ గా ఎంపిక చేయడం విశేషం. గత మూడు సంవత్సరాలుగా మార్కెట్ చైర్మన్ పాలకమండలి లేక సెక్రెటరీ తో వ్యవహారం కొనసాగేది. తెరాస ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రెండు సంవత్సరాలు మార్కెట్ చైర్మన్ లేకపోవడం పార్టీ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి సంవత్సరం లోపు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కమిటీని ఎంపిక చేయడం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చొరవ చూపారు. దీంతో పాలకమండలి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి పాలకమండలి ధన్యవాదాలు తెలిపారు

# భారత దేశానికి రాజ్యాంగమే దిక్సూచి



అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధిబీ

భారత దేశానికి రాజ్యాంగం దిక్సూచి వంటిదని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. భారత రాజ్యాంగం 75వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఐత జంపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చేసిన తహశీల్దార్ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ చైర్మన్ ఐత రాజు మాదిగ విచ్చేసి మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ పటిష్టతతో దేశ అభివృద్ధి ప్రయాణం సాగుతుందన్నారు. భారతదేశం ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఉండాలని రాజ్యాంగం ఆశిస్తోందని, ఆ ఆశయాలను సజీవంగా ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. విభిన్నమైన మన దేశాన్ని.. రాజ్యాంగం ఏకీకృతం చేస్తోంది అన్నారు. రాజ్యాంగ నిర్మాణంపై ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులు అని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే సుదీర్ఘమైన రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఉపోద్ఘటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మాచర్ల పరమేశ్వర్, గారె సందీప్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గారె నరేష్, పిరని ప్రవీణ్, రాము, ప్రశాంత్, మధు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు,కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త నిరసన లో భాగంగా సూర్యాపేటలో బైక్ ర్యాలీ



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు,కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ స్కమ్ జాతీయ కమిటీ పిలుపు లో భాగంగా ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లి కొత్త బస్ స్టాండ్ నుండి శంకర్ విలాస్, పాత బస్ స్టాండ్, పొట్టి శ్రీరాములు సెంటర్, మీదగా వాణిజ్య భవన్ వరుకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐకమ్స్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అధ్యక్షతన సభ నిర్వహించారు.ఈ సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శీను, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు, ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి ఎస్ కే నజీర్, తెలంగాణ రాష్ట్ర రైతు సంగం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు రెబల్ శ్రీను, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డ శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిధూళిపాటి ధనంజయలు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేసి, రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతుల పోరాడుతున్న అమలు చేయడం లేదు అని అన్నారు. నాలుగు కార్మిక కోడ్స్ వల్ల కనీస వేతనం ఉద్యోగ భద్రత సామాజిక భద్రత ఎనిమిది గంటల పని విధానం ట్రేడ్ యూనియన్ హక్కుల వంటి హామీలను రద్దు చేస్తూ చేస్తున్నారు అని అన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని కార్మిక సంఘాలు సంవత్సరాలుగా పోరాడుతున్నాయి. కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు,కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈరోజు దేశవ్యాప్తంగా స్కమ్ , జాయింట్ ఫ్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనిట్స్ పిలుపులోభాగంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న.ఈ ప్రభుత్వం ఆలోచన చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. తక్షణమే మోడీ ప్రభుత్వం అన్ని పంటల ఉత్పత్తి ఖర్చుకు 50% (సి2 ం50 )కలిపి మద్దతు ధరలను ప్రకటించి చట్టబద్ధ కొనుగోలు హామీలు ఇవ్వాలి. రైతులందరికీ పూర్తిగా పంట రుణాలను మాఫీ చేయాలి. లేబర్ నాలుగు కోర్సులను రద్దు చేసి కాంట్రాక్టు విధానాన్ని నిషేధించాలి. కనీస వేతనం నెలకు 26000 పెన్షన్ 10000 అందరికీ ఇవ్వాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపి రక్షణ,రైల్వే,ఆరోగ్య,విద్యా, విద్యుతుని ప్రైవేటీకరించొద్దు, గృహాలకు ఉచితంగా విద్యుత్ 300 యూనిట్స్ వరకు ఇవ్వాలి , స్మార్ట్ మీటర్లు ను పెట్టవద్దు అని అన్నారు. రైతు భరోసా వానకాలం యాసంగి పంటలకు ఇవ్వండి ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన విధంగా పంటలకు బోనస్ ఇవ్వాలి కౌలు రైతులను గుర్తించి అన్ని పథకాలు వర్తింపజేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టపరమైన చర్యలు తీసుకోని, పంటల బీమా పథకం అమలు చేసి, బీమా పథకం రైతులకు –కౌలు రైతులకు వర్తింప చేయాలనీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కోట మధుసూదన్ రెడ్డి, పోరడ్ల దశరద, కునుకుంట్ల సైదులు, పోలేబోయిన కిరణ్, బుర్ర వెంకటేశ్వర్లు, దంతల రాంబాబు, గుగులోత్ రాజారాం,కమ్మపాటి రాము యాకలక్ష్మి,శ్రీనివాస్ రెడ్డి, మేడమెట్లు వెంకటేశ్వరు రావు, రాంబాబు,ఏపూరి సోమయ్య,జడ శ్రీనివాస్, రేమిడాల రాజు, ప్రభాకర్ రమేష్,సుకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల నర్సాక్క, తడకమళ్ల సంజీవ్, సామా నర్సి రెడ్డి, మైబెల్లి,పుల్లూరి సింహాద్రి, బండి రవి, దండి ప్రవీణ్, దుర్గయ్య వీరు నాయక్ పల్స్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి..



అక్షరవిజేత,కంగ్టి :

కంగ్టి మండల గ్రామ కేంద్రం పరిధిలోని ఎస్సీ కాలనిలో ఈరోజు నూతన బీటీ రోడ్డు ను సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుండి నుండి తడ్కాల్ రోడ్డు వరకు మొత్తం 2కోట్ల 5లక్షల రూపాయల నిధులతో తో బీటీ రోడ్డు మంజూరు చేయించిన సందర్భంగా ఈరోజు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే గారుట్లాడుతూ ఈ రోడ్డును ఏర్పాట్లు చేయాలని ప్రజలకు ఎంతగానో ఇబ్బంది అవుతుంది అని గతం లో ఇక్కడి ప్రజలు ఎన్నో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు అయినా గత ప్రభుత్వం లోని టిఆర్ఎస్ నాయకులు ఈ రోడ్డు గురుంచి గాని ఇక్కడి ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు నేను ఎన్నికల సమయం లో రోడ్డు వేస్తానని మాటఇచ్చిన ప్రకారం నేను గెలిచిన మొదటి సంవత్సరంలోనే శంకుస్థాపన చేసి వేయిస్తున్నం అని ఎమ్మెల్యే అన్నారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాటు పట్లోళ్ల చంద్ర శేకర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు రాకేష్ కుమార్ షేట్కర్ రాష్ట యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షఫుల్ సాబ్ సిడిసీ చైర్మన్,దామా నాగన్న మాజీ ఎంపీపీ, సర్దార్ నాయక్ మాజీ జడ్పీటీసీ,వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్,పండరి రెడ్డి,బాబు పాటిల్,బసి రెడ్డి, కుర్తె శ్రీనివాస్ రెడ్డి, మాధవ రావు,మనోహర్, జ్ఞానేశ్వర్ పాటిల్,కాలే రాజు,గణేష్,విఠల్,మోగులప్ప,బాబు రావు,చంద్ర రెడ్డి,పల్లవి పరుశురాం,శివాజీ నాయక్,మరియు కంగ్టి గ్రామానికి చెందిన ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం




అక్షర విజేత మరిపెడ:- ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ,మరిపెడ లో భారత భారత రాజ్యాంగ దినోత్సవం ను ఘనంగా ఎన్ఎస్ఎస్ మరియు పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.జీవన్ కుమార్ సిబ్బంది భారత రాజ్యాంగం గురించి, కమిటి గురించి సర్వసత్తాక ,సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య ,గణతంత్ర గురించి చెప్పడం జరిగింది. అలాగే ప్రియాంబుల్ ను విద్యార్థుల చేత ప్రమాణం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ డాక్టర్ గట్టిగుండె. వెంకయ్య మరియు పొలిటికల్ సైన్స్ లెక్చరర్ జి. లక్ష్మా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం సుబ్రహ్మణ్యం, డాక్టర్ సేట్రామ్, డాక్టర్ జి వరలక్ష్మి, డాక్టర్ కే నర్సింహారావు, ఎం వెంకటరమణ, సురేందర్ రెడ్డి , వెంకన్న , రవి నాన్ టీచింగ్ సిబ్బంది ఎస్ కే యాకూబ్ ,నరసయ్య, రమాదేవి ,ఉప్పలయ్య, విద్యార్థిని, విద్యార్థులు అందరూ పాల్గొనడం జరిగింది.

## నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



### -నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్

అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిః

జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ మరియు సూపరిండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు జనగామ జిల్లా పాలకుర్తి మండలం కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల నందు రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వ్యాసరచన పోటీలు మరియు ర్యాలీ నిర్వహించి ప్రియాంబుల్, చదివించడం జరిగింది. వ్యాసరచన పోటీలో విజేతలైన వారికి ముఖ్య అతిథిగా మండల ఎంపీడీవో, ఎంఈఓ నరసయ్య ,పాల్గొని విజేతలకు మొదటి బహుమతి బి వైష్ణవి, ద్వితీయ బహుమతి జే లేఖన మరియు తృతీయ బహుమతి ఏ తేజశ్రీ లకు బహుమతులను అందజేయడం జరిగింది వీరు మాట్లాడుతూ దేశ రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథంఅని అన్నారు.

రాజ్యాంగం అన్ని రకాల కులమత వ్యవస్థను సమానత్వంగా చూడడంలో తోడ్పడుతుందని అన్నారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్ మాట్లాడుతూ రాజ్యాంగం రాయడానికి అంబేద్కర్ చాలా శ్రమించారని అంబేద్కర్ ఆశయాలను ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయురాలు లు , నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగంలో ప్రతి మనిషికి సమాన హక్కులు స్వేచ్ఛ సమానత్వం కల్పించాలని వారు అంబేద్కర్ కొనియాడారు.

## కావాలి మధు బీసీ సంఘం మిత్రబృందంతో ఘనంగా జన్మదిన వేడుకలు



అక్షర విజేత, తాండూరు

తాండూర్ నియోజకవర్గం యాలాల మండలం బిసి సంఘం ఆధ్వర్యంలో మా మిత్రుడు అందరిని ఆప్యాయంగా అన్న తమ్ముడు అని పలకరించే వ్యక్తి రాస్నం మాజీ సర్పంచ్ కావాలి సురేఖ భర్త మధు మా మిత్ర బృందం తరపున ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో యాలాల మండల బిసి సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణాచారి దేవనూర్ మాజీ యువ సర్పంచ్ ఆకుల శివకుమార్ యూత్ కాంగ్రెస్ యాలల మండల మాజీ అధ్యక్షులు గాజుల మన్నన్ ఉద్యమకారుడు ప్రకాష్ గౌడ్ శ్రీధర్ తదితరులు కలిసి ఘనంగా నిర్వహించారు.

## కరటెమాస్టర్ విజయ్ కి ఘన సన్మానం.



అక్షర విజేత పెబ్బేర్

ఆల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కుంగ్ ఫు కరాటే మాస్టర్ నలవాల విజయ్ కి పెబ్బేరు గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, కోశాధికారి సురగౌని రంగస్వామి గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి విద్యార్థులకు యుద్ధ విద్యలు నేర్పిస్తూ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికవ్వడం అభినందనీయం అన్నారు. యువత చెడు మార్గంలో పోకుండా ఇలాంటి యుద్ధ విద్యలు నేర్చుకొని మంచి నైపుణ్యం కలిగి భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని ఆకాంక్షించారు.

# అహిల్యాబాయి హెూల్కర్ జీవితం ఎందరికో ఆదర్శం

- ఖమ్మంలో లోక మాత అహిల్యాబాయి హెూల్కర్ పుస్తక ఆవిష్కరణ .
- అఖిల భారత సమరసత కళా విభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్.

అక్షర విజేత ఖమ్మం:

అహిల్యాబాయి హెూల్కర్ జీవితం ఎందరికో ఆదర్శం అని అఖిల భారత సమరసత కళా విభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం అహిల్యా బాయి హెూల్కర్ 300 వ జయంతి ఉత్సవాల సందర్భంగా సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఆమె జీవిత చరిత్ర పుస్తకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఖమ్మం నగరంలో సంఘ కార్యలయం లో ఏర్పాటు చేసిన కార్యమంలో లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో 16 మందికి పైగా మహిళలు ప్రధాన పాత్ర పోషించారని, చిత్తు ప్రతిని తయారు చేయటంలో విశేష కృషి సల్పిన బి ఎన్ నర్సింగ రావు, డా రాజేంద్ర ప్రసాద్,సర్దార్ వల్లభ భాయి పటేల్ తో పాటు డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ డా బి ఆర్ అంబేద్కర్ చేసిన ప్రయత్నం వల్ల అందరికి ఆమోద యోగ్యమైన రాజ్యాంగం లభించిందన్నారు. కుల,మత,లింగ,భాష,ప్రాంత భేదం లేకుండా సమాన హక్కులు ప్రసాధించిందని వారు పేర్కొన్నారు. అలాగే 1750 లోనే మహిళా సైన్యం నిర్మించి,ఆయుధాల కర్మాగారం కూడా ప్రారంభించిందనీ, చేనేత కార్మికుల ద్వారా ప్రపంచ ప్రసిద్ధి పొందిన మహేశ్వరం చీరలను తయారు చేయించి,ప్రోత్సాహం కల్పించిందనీ వివరించారు. రైతులు పండించిన పంటలకు అన్ని చోట్ల అమ్మడానికి అవకాశం ఇచ్చింది, బద్రీనాథ్ దేవాలయం మొదలు రామేశ్వరం ఆలయాల వరకు మొత్తం 150 దేవాలయాలను పునరుద్దరణ



చేసిందనీ పేర్కొన్నారు. వితంతువులకు ఉపాధి సౌకర్యం కల్పించి,భర్తను కోల్పోయిన అహిల్యాబాయి హెూల్కర్ ఆ రోజుల్లోనే మహిళా సాధికారత కోసం కృషి చేసిన ధీర వనిత గా నేటి తరానికి పరిచయం చేయవలసిన కర్తవ్యం మన పైన ఉందని అప్పాల ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమరసత వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర జయపాల్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు కోటిరెడ్డి పాల్గొన్నారు.

# బస్సు, ట్రాక్టర్ డీ

- బస్సు డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది

అక్షర విజేత కొండపాక

కుకునూరుపల్లి రాజీవ్ రహదారి పై బస్సు ట్రాక్టర్ డి, పలువురికి గాయాలైన సంఘటనలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ నుండి సిద్దిపేట వైపు వెళ్తున్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోకు చెందిన బస్సు, రాంగ్ రూట్లో వడ్ల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ బలంగా ఢీకొనడంతో ట్రాక్టర్ పూర్తిగా ధ్వంసం కాగా, బస్సులో ఉన్న పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. బస్సు డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న 108 కొండపాక సిబ్బంది, మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలెట్ శ్రీనివాస్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని, ప్రమాదంలో గాయపడిన వారిని అంబులెన్స్ లో గజ్వేల్



ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో బస్సు డ్రైవర్ దాస్, నీలిమ అరుణ విజయ శిరీష ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది












# సకల జన భోజనాలను జయప్రదం చేయండి

-ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బానోత్ రమేష్ నాయక్.

అక్షర విజేత ఖమ్మం:

డిసెంబర్ 1న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో జరిగే జన భోజనాలలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బానోత్ రమేష్ నాయక్ పిలుపునిచ్చారు . ప్రత్యామ్నాయ సాంస్కృతిని పెంపొందించి కుల నిర్మూలన చైతన్యంతో ఈ కార్యక్రమంలో గిరిజన పెద్దలు ప్రజలు ఉద్యోగులు అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు . ప్రజల ఐక్యతతోనే గిరిజన సమస్యలు పరిష్కారం అవుతాయని దానికి సమాజం కూడా ఆమోదించాలని అన్నారు . అన్ని కులాల ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు కుల భోజనాలకు వెళ్లి కుల గొప్పతనాన్ని చాటింపు వేయటం రాజ్యాంగ విడుదూరం అని ఈ సందర్భంగా విమర్శించారు . రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ప్రజా ప్రతినిధులు కుల మత కార్యకలాపాలకు దూరంగా ఉండవలసిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు .



డిసెంబరు ఒకటి ఆదివారం నాడు బల్లేపల్లిలో మలీదు జగన్ తోటలో జరిగే సకల జన భోజనాలను జయప్రదం చేయాలని ఖమ్మం ప్రజలకు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో రవిచంద్ర చౌహన్ , బానోత్ దేవేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు .

# నూతన రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం





అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలం మల్యాల నుండి గుడిపేట వరకు కోటి 35 లక్షల పిఆర్ రోడ్డు కు మంగళవారం స్థానిక శాసనసభ్యుడు మేడిపెల్లి సత్యం ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చేందేల చర్యలు తీసుకుంటున్నారని, దీనికి అనుగుణంగా నిధులు కేటాయిస్తున్నారని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి దొంగ ఆనంద రెడ్డి,దారం ఆదిరెడ్డి,బత్తిని శ్రీనివాస్ గౌడ్,నేరెళ్ల సతీష్ రెడ్డి,లక్ష్మణ చారి,ప్రకాష్ రెడ్డి,మారుతి,రాజిరెడ్డి,వెంకీ, నక్క అనిల్,ఓల్లాల మల్లేశం గౌడ్,మ్యక లక్ష్మణ్, శనిగరపు తిరుపతి,మ్యక సాయి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో అన్ని రకాల వసతులు కల్పిస్తాం





## -తొర్రూర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన -పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిబీ

నేడు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తొర్రూర్ మండలం హరిపిరాల గ్రామంలో సుమారు పన్నెండు లక్షల (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో మంజురైనా అంగన్వాడీ భవనా నిర్మాణ పనులు, మరియు చింతలపల్లి నుండి కపురియా తండా వరకు ఒక కోటి తొంభై లక్షల రూ, (సి.ఆర్.ఆర్) నిధుల నుండి మంజూరైన బీటీ రోడ్డు పనుల,మరియు సోమారం గ్రామంలో (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనుల్లో ముఖ్య అతిథిగా హాజరు శంకుస్థాపన చేసి ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు హనుమా%శీ%డ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని,నూతనంగా నిర్మించబోయే అంగన్వాడి కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమలక్షమని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.గ్రామ ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు.గ్రామాల్లో సమస్యలు తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్, తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, నిరంజన్ రెడ్డి,తొర్రూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు,యూత్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



అక్షర విజేత నర్సింహులపేట

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో నాబార్డ్ వారి ఆర్థిక సహాయంతొ డి. సి.సి. బి సౌజన్యంతో 44 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన పి.ఎ.సి.ఎస్ భవనాన్ని డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విఫ్ డాక్టర్ రామచంద్రనాయక్ మంగళవారం ప్రారంభోత్సవం చేశారు, అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలను పూర్తి చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న రకం వడ్లకు బోనస్ తో కలిపి క్వింటాకు 2830 రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని అలాగే దొడ్డు రకం వడ్లకు క్వింటాకి 2320 రూపాయల మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రూపాయలు వడ్లు అమ్మిన రైతుల ఖాతాలలో వారం రోజులలో ప్రభుత్వం జమ చె స్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో, తహశీల్దార్ నాగరాజు డి.సి.సి.బి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, డి.సి.సి.బి నెంబర్ చాపల యాదగిరి రెడ్డి, ఏ.ఎం.సి తొర్రూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు నాయక్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, పి.ఎ.సి.ఎస్.చైర్మన్ సంపేట రాము, డైరెక్టర్ రజినీకాంత్ రెడ్డి మరియు ఇతర డైరెక్టర్లు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దశ్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు,ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి పెద్దపీట ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి





## - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అక్షరవిజేత,కంగ్టి :

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కంగ్టి మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మౌలిక సదుపాయాల కల్పన కోసం నాలుగు కోట్ల 29 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కంగ్టి లో స్థానిక సుభాష్ చంద్రబోస్ చౌక్ నుండి తడ్కల్ రోడ్డు వరకు రెండు కోట్ల ఐదు లక్షలు , ఘన్ పూర్ లో రెండు కోట్ల పద్నాలుగు లక్షలు జుక్కల్ నియోజకవర్గంలోని తాండ తాండ పిడబ్ల్యుడి రోడ్డు వరకు బీటీ రోడ్డు , తడ్కల్ లో 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఒకే రోజు నాలుగు కోట్ల 29 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అభివృద్ధి పనుల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని తెలిపారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని చెప్పారు. వడ్లు కొనుగోలు చేసిన 2-3 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నట్టు ఆయన స్పష్టం చేశారు. కంగ్టి రోడ్డును ఏర్పాటు చేయాలని ప్రజలు అనేక సార్లు ధర్నాలు నిర్వహించారని, కానీ గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ నాయకులు ఈ సమస్యపై పట్టించుకోలేదని ఎమ్మెల్యే విమర్శించారు. ఎన్నికల్లో చేసిన హామీ ప్రకారం, తాను గెలిచిన తరువాత మొదటి సంవత్సరంలోనే శంకుస్థాపన చేసి, ఇప్పుడు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నజీమ్ ఖాన్ , ఏడిఏ నూతన్ కుమార్ , ఎంపీడీవో సతయ్య , పట్లోళ్ల చంద్ర శేకర్ రెడ్డి (డిసిసి ప్రధాన కార్యదర్శి), రాకేష్ కుమార్ షేట్కర్ (రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి), మండల పార్టీ అధ్యక్షుడు మల్ల రెడ్డి, షఫుల్ సాబ్ (సిడిసి చైర్మన్), దామా నాగన్న (మాజీ ఎంపీపీ), సర్దార్ నాయక్ (మాజీ జడ్పీటీసీ), వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, పండరి రెడ్డి, బాబు పాటిల్, బసి రెడ్డి, కుర్తె శ్రీనివాస్ రెడ్డి, మాధవ రావు, మనోహర్, జ్ఞానేశ్వర్ పాటిల్, కాలే రాజు, గణేష్, విఠల్, మోగులప్ప, బాబు రావు, చంద్ర రెడ్డి, పల్లవి పరుశురాం, శివాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మన ఊరి పనుల జాతర కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు భూమి పూజ



ముస్తాబాద్ నవంబర్ 26

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 'మన ఊరిలో పనుల జాతర' కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన మద్దికుంట ఎల్లయ్య అనే రైతు పశువుల పాక నిర్మాణంకు భూమి పూజ చేసిన మండల ఎమ్మార్వో,ఎంపీడీవో,ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింహులు,మండల సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు,మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భానుచందర్,మోర్రాయిపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు కుమార్,అధికారులు మండల ఎమ్మార్వో సురేష్,ఎంపీడీవో బిరయ్య,ఏపీవో ఆనంద్ మోహన్,పంచాయతీ కార్యదర్శి రమేష్,ఎన్ఆర్ ఈజీఎస్ అధికారులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ పశ్చిమ గోదావరి జిల్లా కార్యవర్గ సమావేశం...

## -ముఖ్య అతిథిగా పాల్గొన్న -నేషనల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ మమత నాగిరెడ్డిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు....

అక్షరవిజేతభీమవరం :

భీమవరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా యూత్ అధ్యక్షులు సోము. నాగ కేశవ్ బాబు, ఆధ్వర్యంలో యువ జన కాంగ్రెస్ పశ్చిమ గోదావరి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యువజనకాంగ్రెస్ పర్యటనలో భాగంగా భీమవ రం రావడం జరిగింది.శక్తి అభియాన్ ఇంది రా ఫెలో మహిళల అభివృద్ధి కోసం ఈ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన అభివృద్ధి చెయ్యాలని యువజన కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా ఆయన పిలుపు నివ్వడం జరిగింది. నౌకరి దో నాసా నహి అనే కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ సమస్యను నిర్మూలించాలి అని మేము మోడీని కోరుతున్నాం నిరు ద్యోగ సమస్య ఎక్కువ అవ్వ టం వల్ల యువకులు మత్తుకు అలవాటయ్యి చెడు వ్యస నాలకు పాల్పడుతున్నారు ఉద్యోగరీత్యా కుటుంబాలకు దూరమై అనేక ఇబ్బందులకు గురవుతున్నారు మోడీ మీరు ఏదైతే రెండు కోట్ల ఇస్తానని హామీ ఇచ్చారు అలాగే నారా లోకేష్ యువగలంలో నిరు ద్యోగులకు 20 లక్షల ఉద్యో గాలు ఇస్తామని హామీ ఇచ్చా రు మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నౌకరి దో నాసా నహి కార్యక్రమం ద్వారా డిమాండ్ చేస్తున్నాం. అనంతరం నియోజవర్గ ఇంచార్జ్ అంకెం సీతారామ్ మాట్లాడుతూ వైసిపి హయాంలో కంటైనర్ లో దొరికిన గంజాయి అలాగే కూటం ప్రభుత్వం చెందిందని అలాగే ఓటమి ప్రభుత్వం



అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను మానేసి వైసిపి హయాంలో జరిగిన అవినీ తిపైన ఇన్ని రోజులు పబ్బం గడుపుకుంటూ వచ్చారు అదానీకి కట్టబెట్టినటువంటి పోర్టులు గాని ఎయిర్పోర్టు గాని రైల్వే గాని అదానీకి కొన్ని కోట్ల రూపాయలరుణ మాఫీ చేస్తున్నారు. అదే మనదేశంలో ఉన్న విద్యా ర్థులకు ఎందుకు చేయరు మహిళలకు ఎందుకు చేయరు అని ఆవేదన వ్యక్తం చేశారు రానున్న రోజుల్లో యువజన కాంగ్రెస్సు గ్రామ గ్రామాన అభివృద్ధి చేసి మహిళా సాధి కారత కోసం పాటుపడతామని హామీ ఇచ్చారు.భీమవరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంకెం.సీతా రామ్,జిల్లా యూత్ అధ్యక్షులు సోము.నాగ కేశవ్ బాబు, ఉండీ నియోజకవర్గం సోడదాసి.గం గయ్య హరికిరణ్ పాలకొల్లు, మద్దాల. సాయికుమార్,భీమ వరం పట్టణ అధ్యక్షులు బోనం రవికుమార్ మేడపాటి సాగర్ , మహిళా కాంగ్రెస్ నాయకు రాలు సోడదాసి సేల్వియా కాంగ్రెస్ కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు

# రౌడీ మేళ కార్యక్రమం నిర్వహించిన పోలీసులు.




మెట్ పల్లి, నవంబర్26,

జగిత్యాల జిల్లా కోరుట్ల,మెట్ పల్లి పట్టణం పోలీస్ స్టేషన్ ఆవరణలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్ పల్లి డిఎస్పి రాములు ఆధ్వర్యంలో రౌడీ మేళ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి రాములు మాట్లాడుతూ..సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లకు అందరికీ ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేయకూడదని, చట్ట విరుద్ధ పనులు చేయకూడదని సత్ప్రవర్తన కలిగి ఉండాలని తెలిపారు. అదేవిధంగా వారి యొక్క ప్రస్తుత వివరాలను సేకరించి వారిపై నిఘా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు డిఎస్పి సూచించారు.